Published from Kadapa PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:259 | మంగళవారం | సెప్టెంబరు 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.259 | Tuesday | 02 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



లోపలి పేజీలో శ్రీ శక్తి గణపతికి విశేష పూజలు






# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?.. వైఎస్సార్సీపీకి చంద్రబాబు సవాల్







❖ రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
❖ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
❖ బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాల పై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
❖ అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ ❖ రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ

ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు.

2లో

# భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

❖ 30 ఏళ్ల కిందట తొలిసారిగా సీఎం బాధ్యతలు అందుకున్న చంద్రబాబు
❖ శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
❖ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కితాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు. చంద్రబాబు దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి అని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కొనియాడారు. "భవిష్యత్తును ఊహించి ప్రణాళికబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు అభివృద్ధిని పరుగులు పెట్టించాయి. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలో కొండలు, గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా

మిగతా 2లో

## సీఎంగా 30 ఏళ్లు.. చంద్రబాబుపై తనయుడు లోకేశ్ ప్రశంసల వర్షం



2లో

## సీఎం నారా చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



లోపలి పేజీలో

## ఆపరేషన్ స్వర్ణతో పవిత్ర స్వర్ణముఖి నదికి మహర్దశ



లోపలి పేజీలో

-తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



## నిమజ్జనంలో అపశృతి

-ట్రాక్టర్ అదుపుతప్పి ఒకరు మృతి
-పలువురికి గాయాలు
-పరామర్శించిన మంత్రి సవిత

లోపలి పేజీలో



## మిట్ట మల్లేశ్వరునికి విశేష పూజలు

లోపలి పేజీలో

## అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

❖ గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్ ❖ అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు ❖ జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న

మిగతా 2లో

# వైఎస్సార్సీపీ శ్రేణులకు వైయస్ జగన్ భరోసా

క్యాంప్ కార్యాలయంలో ప్రజలతో మమేకం


ప్రజాభూమి ప్రతినిధి,పులివెందుల:
పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్... కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోం దని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క పోలీసు వ్యవస్థనే కాకుండా అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని వైయస్ జగన్ మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలిగానీ.. కీడు చేయకూడదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో



## ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

❖ బంగాళాఖాతంలో రానున్న 24 గంటల్లో అల్ప పీడనం ❖ ఏపీలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు ❖ ఉత్తరాంధ్రలోని నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ ❖ మరో 8 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానల సూచన
❖ సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరిక



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్ప పీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో మంగళవారం, బుధవారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది.విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,

మిగతా 2లో

## భూకంపంతో అతలాకుతలమైన ఆఫ్ఘనిస్థాన్ కు మోదీ ఆపన్న హస్తం

❖ అఫ్ఘానిస్థాన్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం ❖ 800 మందికి పైగా మృతి, 2500 మందికి గాయాలు
❖ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి ❖ సాయం అందించేందుకు భారత్ సిద్ధమని ప్రకటన

న్యూఢిల్లీ:ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన ఘోర భూకంప విపత్తుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో ఆఫ్ఘన్ ప్రజలకు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు బాధాకరం... సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ:బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది.

మిగతా 2లో



# హరీశ్‌రావు, సంతోష్, మేఘా కృష్ణారెడ్డి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక : ఎమ్మెల్సీ కవిత

❖ కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని నిర్ణయించిన ప్రభుత్వం ❖ స్పందించిన ఎమ్మెల్సీ కవిత ❖ కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత... అమెరికా నుంచి తిరిగి వస్తూనే సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉదయం విమానాశ్రయంలో దిగిన కవిత... సాయంత్రానికి ప్రెస్ మీట్ పెట్టారు. తన తండ్రి కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని బీఆర్ఎస్ లోని కొందరు అవినీతికి పాల్పడ్డారని, ఆయనకు చెడ్డపేరు తెచ్చారని మండిపడ్డారు. చిన్న కుమారుడి పైచదువుల కోసం గత నెలలో అమెరికా వెళ్లిన కవిత తిరిగొచ్చిన తర్వాత వెంటనే బీఆర్ఎస్ నాయకులపై విమర్శలకు దిగడం గమనార్హం. హైదరాబాద్ లో సోమవారం ఆమె ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు.

మిగతా 2లో

# సంపాదకీయం

## ఏంటీ... పవన్ త్రిశూల్.. మంత్రం?



జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తాజాగా త్రిశూల్ పేరుతో ఒక కీలక కార్క్రమ ానికి శ్రీకారం చుట్టారు. విశాఖలో ముగిసిన సేనతో సేనాని కార్యక్రమంలో దీనిని ప్రకటించారు. ఇది తారకమంత్రంగా పనిచేస్తుం దని చెప్పారు. దీంతో ఇప్పుడు ఏ ఇద్దరు జనసేన కార్యకర్తలు కలుసు కున్నా.. త్రిశూల్ గురించిన చర్చే జరుగుతోంది. మరి ఇది ఏంటి? దీనివల్ల పార్టీకి ఎలాంటి ప్రయో జనం జరుగుతుంది? పార్టీ ఏవిధంగా పుంజుకుం టుంది? అనే విషయాలు ఆసక్తిగా మారాయి. త్రిశూల్ అంటే.. దీనిలోనే ఉన్నట్టుగా మూడు అంచలుగా పార్టీని విస్తరించనున్నారు.

1) పార్టీ లో కార్యకర్తలను బలోపేతం చేయడం: దీనిని మరింత విస్తరించన ున్నారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాలకే పరిమితమైన జనసేన సభ్యత్వాన్ని త్వరలోనే గ్రామీణ స్థాయికి తీసుకువె ళ్తారు. గ్రామ గ్రామానా కూడా.. జనసేన జెండా ఎగురవేసే ప్రయత్నాలు ముమ్మరం చేయనున్నారు. తద్వారా ఎక్కవ మందికి పార్టీని చేరువ చేయను న్నారు. ఇది తొలి మంత్రం.

2) నాయకత్వం: పార్టీలో చేరిన వారు.. ప్రస్తుతం ఏచేయాలన్న విషయంపై సందిగ్ధ పరిస్థితి ఏర్పడింది. ఏం చేస్తే.. ఏం జరుగుతుందో అనే చర్చ కూడా ఉంది. ఇక, మీదట అలాంటి చర్చకు తావు లేకుండా.. నాయకత్వ పటిమను పెంచుతారు. ప్రతి మూడు మాసాల కు కార్యకర్తల నుంచి నాయకులను తయారు చేస్తారు. లేదా గుర్తిస్తారు. వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తారు.తద్వారా.. పార్టీలో గుర్తింపు లభించేలా చేస్తారు. ఇది నాయకుల సంఖ్యను పెంచేందుకు దోహదప డనుంది. ఇది రెండో మంత్రం.

3) భద్రత-బాధ్యత: ఇది త్రిశూల్ కార్యాచరణలో కీలకమని పవన్ చెబుతున్నారు. పార్టీ నాయకులకు , వారి కుటుంబాలకు కూడా పార్టీ అండగా ఉంటుంది. అదేసమయంలో వారి బాధ్యతలను కూడా పెంచుతుంది. వచ్చే పదేళ్లలో పార్టీని జాతీయస్థాయిలో విస్తరించాలన్న ప్రణాళిక ఉన్న నేపథ్యంలో మూడో దశకు చేరుకున్న కార్యకర్తలు.. ఎమ్మెల్యే స్థాయిలో బాధ్యతలు అప్పగించనున్నారు. వారికి అదే సమయంలో పార్టీలోనూ మంచి గుర్తింపు.. వారికి అధికార ప్రతినిధులుగా మంచి రాణింపు వచ్చేలా చేస్తారు. ఇలా.. త్రిశూల్ కార్యాచరణ ద్వారా.. పార్టీని మూడు రూపాల్లో డెవలప్ చేయాలన్నది సేనాని పెట్టుకున్న లక్ష్యం.

## హరీశ్‌రావు, సంతోష్, మేఘా కృష్ణారెడ్డి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక

మొదటిపేజీ తరువాయి

తన తండ్రి కేసీఆర్ పక్కనున్న కొందరు ఆయన పేరు చెప్పుకొని అనేక చెడ్డపనులు చేశారని అన్నారు. అనేక రకాలుగా లబ్ధి పొందారని, అనేక చెత్త పనులు చేశారని వారి కారణంగానే నేడు బద్నాం అయ్యే పరిస్థితి వచ్చిందని కవిత ఆరోపించారు. వీరందరి కారణంగానే కేసీఆర్ కు అవినీతి మరక అంటిందన్నారు. ఇది ఎందుకోసం వస్తుందో ఆలోచన చేయాలని పార్టీ శ్రేణుల ను కోరారు. ఇందులో మాజీ మంత్రి హరీశ్ రావు పాత్ర లేదా? అని ప్రశ్నించారు. హరీశ్ ఐదేళ్ల పాటు సాగునీటి మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. మాజీ ఎంపీ సంతోష్ పేరు చెప్పకుండానే మాజీ ఎంపీ అని ప్రస్తావిస్తూ, వీరితో పాటు మేఘా ఇంజినీరింగ్ క్రిష్ణారెడ్డి పేరునూ బయటకు తెచ్చారు. కాళేశ్వరంలో కుంగింది చిన్న భాగమేనని, మొత్తం ప్రాజెక్టు పోయినట్లు రాద్ధాంతం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారు.. కేసీఆర్ ప్రజల కోసం పనిచేశారని... కానీ, ఆయన పక్కనున్న వారు ఆస్తులు పెంచుకోవడానికి పనిచేశారని కవిత ఆరోపించారు. హరీశ్ కు కేసీఆర్ రెండోసారి సాగునీటి మంత్రి పదవి ఇవ్వనిది అందుకేనని అన్నారు. హరీశ్, సంతోష్ తనపై ఎన్నోసార్లు కుట్రలు చేశారని.. అన్నింటినీ తాను భరించానని వివరించారు. తన లేఖ బయటకు వచ్చినప్పుడూ తాను మాట్లాడలేదన్నారు. ఇప్పుడు కేసీఆర్ పేరు బద్నాం అవుతుండడంతతో తాను ఆయన బిడ్డగా తాను బాధపడుతున్నట్లు తెలిపారు.

హరీశ్, సంతోష్ వెనుక రేవంత్...! హరీశ్ రావు, సంతోష్ వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, వారి మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని కవిత ఆరోపించారు. అందుకే వారిద్దరినీ రేవంత్ ఏమీ అనడం లేదని పేర్కొన్నారు. కేసీఆర్ నే టార్గెట్ చేస్తారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక ఇక బీఆర్ఎస్ ఉంటే ఎంత? లేకపోతే ఏంటి? అని ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయం అని అన్నారు. కేసీఆర్ కాలిగోటికి సరిపోని, తెలంగాణ ఉద్యమంతో ఏమాత్రం సంబంధం లేని రేవంత్ రెడ్డి ఆయన మీదనే సీబీఐ దర్యాప్తునకు ఆదేశించారంటే దానికి కారణం మీరు కాదా? అని హరీశ్, సంతోష్ లను కవిత నిలదీశారు. ఈ వయసులో కేసీఆర్ కు ఇలాంటి పరిస్థితి ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా వారినే మోస్తాం.. వారినే ముందుకు తీసుకెళ్తాం అంటే పార్టీ ఎట్లా మనుగడ సాధిస్తుందని వ్యాఖ్యానించారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? వైఎస్సార్సీపీకి చంద్రబాబు సవాల్

ప్రజాభూమిప్రతినిధి, బోయనపల్లి



రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని సీఎం చంద్రబాబు అన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే తన ఆశయమని తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పర్యటించిన సీఎం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దివ్యాంగురాలైన సుమిత్రమ్మకు సీఎం స్వయంగా పింఛన్ నగదు అందజేశారు. అనంతరం బోయినపల్లి లోని దోబీ ఘాట్‌లో రజకులను పలకరించి ప్రభుత్వం నెలా నెలా అందిస్తున్న పథకాలపై ఆరా తీశారు. ఆ తర్వాత వారిని ఇబ్బందులు ఉన్నాయా అడగగా షెడ్లు కావాలని, అలానే దుస్తులు ఆరేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని రజకులు కోరారు. వెంటనే అక్కడ షెడ్లు నిర్మించాలని అధికారులను సీఎం ఆదేశించారు.ఈ కార్యక్రమం అనంతరం బోయనపల్లి ప్రజావేదిక సభలో సీఎం పాల్గొని ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎవరైనా పింఛను తీసుకోకున్నా వచ్చే నెల అందిస్తున్నామని పేదల జీవితాల్లో వెలుగులు రావాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయని అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాయలసీమ ఇకనుంచి రాళ్ల సీమ కాదని రతనాల సీమ అంటూ చెప్పారు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదని, ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు వస్తుందని సీఎం అన్నారు.

అదే మీకు చివరిరోజు: రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయని కానీ 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారని, అలానే దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలని సూచించారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారని కానీ తమ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోందని వివరించారు. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు జాగ్రత్త అని సీఎం హెచ్చరించారు.

వైఎస్సార్సీపీ నా సవాల్‌కి సిద్ధమా: వైఎస్సార్సీపీ నేతలు మొన్నటివరకు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కానీ అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా? అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అంటూ సీఎం సవాల్ విసిరారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధమని, అలానే వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపైనా చర్చకు సిద్ధమని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారని కానీ నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారని కానీ కూటమి వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

## వైఎస్సార్సీపీ శ్రేణులకు వైయస్ జగన్ భరోసా

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు.

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. 90వ దశకంలో ఆయన ఐటీ రంగానికి పెద్దపీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదల కోసం వెలుగు ప్రాజెక్టు ప్రారంభం, మీసేవా కేంద్రాల ఏర్పాటు వంటి నూతన ఆవిష్కరణలు చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు, వీటితోపాటు పారిశ్రామికవృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలను తెలియజేస్తుంది. పాలనా వ్యవహారాల్లో టెక్నాలజీ వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి నిర్దేశకత్వంలో మా మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తోంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎంగా 30 ఏళ్లు.. చంద్రబాబుపై తనయుడు లోకేశ్ ప్రశంసల వర్షం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తన తండ్రిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని సోషల్ మీడి యాలో ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టిన ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమను, దార్శనికతను కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలకు కొత్త రూపాన్నిచ్చి, వాటిని వాస్తవ రూపంలోకి తీసుకురావడమే కాకుండా, పటిష్ఠమైన వ్యవస్థలను నిర్మించిన శకం ఇదని లోకేశ్ అభివర్ణించారు. పరిపాలనలో టెక్నాలజీని జోడించడం, పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగాలు కల్పించడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేశారని లోకేశ్ పేర్కొన్నారు. హైటెక్ సిటీ, జినోమ్ వ్యాలీ వంటి వాటితో రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టారని, భవిష్యత్ నగరాలకు ప్రతీకగా అమరావతిని నిర్మించాలనే సంకల్పాన్ని చాటారని గుర్తుచేశారు. జవాబుదారీతనంతో కూడిన వేగవంతమైన పాలన అందిస్తూ, పౌరులకు, సంస్థలకు సాధికారత కల్పించే వేదికలను నిర్మించారని వివరించారు. పేదరిక నిర్మూలన పథకాలు, రిజర్వేషన్ల అమలుతో సామాజిక న్యాయం అందించడంలో చంద్రబాబు ఎంతో కృషి చేశారని లోకేశ్ ప్రశంసించారు.రాయలసీమ సాగునీటి సమస్యపై చంద్రబాబు చూపిన చొరవను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను తరలించి కరవుపీడిత రాయలసీమను సస్యశ్యామలం చేశారని అన్నారు. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి, గ్రామాల్లో చెరువులను నింపి రైతుల ఆదాయాన్ని స్థిరపరిచారని తెలిపారు. పోలవరం, బనకచర్ల వంటి ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ రతనాలసీమగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."ఇంట్లో 'నాన్న' అని, ఆఫీసులో 'బాస్' అని పిలవడం నా అదృష్టం. ఆయన అనుభవం కలిగిన యువకుడు. స్పష్టత, ధైర్యం, నమ్మకంతో కొత్త సవాళ్లను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు" అని లోకేశ్ తన పోస్టులో ఉద్వేగంగా పేర్కొన్నారు.

## ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, శుక్రవారం మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది.మరోవైపు, ఏపీఎస్డీఎంఏ కూడా అల్పపీడనంపై అంచనాలు వెలువరించింది. ఈశాన్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న మయన్మార్ తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.రేపు విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది.

## అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

మొదటిపేజీ తరువాయి

ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు 'అనాథ ప్రాజెక్టు'గా మారిపోయిందని ఆమె అన్నారు."అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు దక్క లేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గం డి పడితే అసెంబ్లీ వేదికగా హై లెవెల్ కమిటీలనీ, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ గారు ఉద్ధరించింది శూన్యం. అధికా రంలో వచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కడతామని చెప్పి చంద్రబాబు గారు చేస్తుంది కూడా మోసమే. రాజంపేటకు రెండుసార్లు వచ్చిపోయారు కానీ, ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. డ్యామ్ నిర్మాణం కోసం సర్వేల పేరుతో బాబు గారు సైతం కాలయాపన చేస్తున్నారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశా - నిర్దేశం లేకపోవడం శోచనీయం. కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. గత 5 ఏళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. లక్షమందికి త్రాగునీరు అందడం లేదు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## భూకంపంతో అతలాకుతలమైన ఆఫ్ఘనిస్థాన్ కు మోదీ ఆపన్న హస్తం

మొదటిపేజీ తరువాయి

ఈ విషా ద ఘటనలో కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయిన వారికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.ఆదివారం అర్ధరాత్రి 11:47 గంటల సమ యంలో ఆఫ్ఘనిస్థాన్‌ను 6.0 తీవ్రతతో భారీ భూకంపం కుదిపేసింది. ఈ ప్రకృతి విలయం కారణంగా ఇప్పటివరకు 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, మరో 2500 మంది తీవ్రంగా గాయపడినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ ఆఫ్ఘనిస్థాన్ వెల్లడించింది. భూ కంపం ధాటికి అనేక గ్రామాల్లో ఇళ్లు నేలమట్టమయ్యాయని, శిథిలాల కిం ద ఇంకా చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే సమయంలో, బాధితుల పరిస్థితి అత్యంత దయనీ యంగా ఉందని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తాలిబన్ ప్రభుత్వం సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించలేకపోతోందని ఆమె ఆరోపించారు. మానవతా సంస్థలు, అంతర్జాతీయ సమాజం వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు బాధాకరం

మొదటిపేజీ తరువాయి

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తాం

### మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుఎం తిరుమలరెడ్డి



ప్రజాభూమి, రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏ ఏ డబల్యు లో ఇంటింటా పింఛన్ల కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు.. సెప్టెంబర్ నెల కు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు గుర్తు చేశారు. సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారాన్ని నమ్మొద్దు అని ప్రజలకు సూచించారు. టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీకున లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే అధికారులు పంపిణీ చేసేలా చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సి.వెంకట ప్రసాద్, రావిళ్ల గిరి, మాజీ సర్పంచ్ రామభద్ర, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, గంగయ్య, నీలవర్ణం, చిన్న స్వామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపీ, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి గణపతికి విశేష పూజలు



ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తిపీఠం నందు సోమవారం శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు 6'వ రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం లక్ష మొదకాలతో నిర్వహిస్తున్న హొమలలో భాగముగా ఆరవ రోజు 11,116 మోదకములతో శ్రీ క్షిప్ర గణపతి హోమము నిర్వహించారు. సుమారు 2,500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారుఅందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## మరమ్మత్తులకు గురైన కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పెద్దరామాపురం పంచాయతీ, వెంకట్రామాపురం-చికరపల్లి మార్గ మధ్యంలో కల్వర్టు మరమ్మత్తులకు గురైంది. ఈ మార్గ మధ్యంలో రైతులు,వాహనదారులు,ప్రయాణికులు,తీవ్రఇబ్బందులకు గురి అవుతున్నారు. 2021వ సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా వంతెన దెబ్బతినింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరమ్మతులకు గురైన కల్వర్టును పరిశీలించారు. త్వరలోనే నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి,నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతనేని బాలాజీ నాయుడు,బుల్లి నాయుడు,మోహన్ కృష్ణ,సతీష్,మునిరాజ,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారిగా జరిగిన బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్‌ను చంద్రపాలెంకు చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ గెలుచుకుంది



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

గోపాలపట్నంకు చెందిన ఎస్.వి.ఎల్.ఎన్.జెడ్.పి హైస్కూల్ (బాలురు మరియు బాలికలు) బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్ బాలుర మరియు బాలికల టోర్న మెంట్‌లో రన్నరప్‌గా నిలిచారు వైజాగ్, 30 ఆగస్టు, 2025: పికెఎల్ సీజన్ 12లో వారి ప్రారంభ ఆటకు ముందు, వైజాగ్‌లోని పాఠశాలల కోసం బెంగాల్ వారియర్జ్ చాలా ఆలోచనాత్మకమైన, ఆనందించే చొరవను రూపొందించింది, ఇది మొట్టమొదటి బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్‌ను నిర్వహించింది. ఈ పోటీ వైజాగ్‌లోని ఐకానిక్ ఆర్‌కె బీచ్‌లో జరిగింది. బీచ్‌లో వరుసగా జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు మరియు ఉత్కంఠభరితమైన పోటీల తర్వాత, చంద్రపాలెం, మదువాడ నుండి వచ్చిన జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర మరియు బాలికల పోటీలలో టైటిల్‌ను గెలుచుకుంది. రెండు ఫైనల్స్‌లోనూ, చంద్రపాలెం, మదువాడలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గోపాలపట్నం నుండి S.V.L.N.Z.P హై స్కూల్ (బాలురు మరియు బాలికలు) తో తలపడింది. బాలికల ఫైనల్‌లో చంద్రపాలెం, మదువాడలోని ZPH%50-11 తేడాతో గెలిచింది, మరియు బాలుర ఫైనల్‌లో వారు 37-12 తేడాతో గెలిచారు. ఈ పోటీలో 10 రోజుల పాటు గొప్ప ఉత్సాహం మరియు నైపుణ్యం కనిపించింది, వైజాగ్ నలుమూలల నుండి 3,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మరియు ఈ రోజు, RK బీచ్‌లో, ఈ ఉత్కంఠభరితమైన పోటీ యొక్క గ్రాండ్ ఫినాలే జరిగింది. ఆగస్టు 31న డిఫెండింగ్ ఛాంపియన్స్ హర్యానా స్టీలర్స్‌తో తలపడే పికెఎల్ సీజన్ 12లో బెంగాల్ వారియర్జ్ తొలి ఆటను చూడటానికి మదువాడలోని చంద్రపాలెం నుండి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కూడా ఆహ్వానం అందింది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం డాక్టర్ కందుల నాగరాజు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు 32వ వార్డులోని భీమ్ నగర్, పూతి వారి వీధి, కృష్ణ గార్డెన్లో ప్రతి ఇంటికి నేరుగా వెళ్లి సుమారు 689 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి వేగం పుంజు కుందని చెప్పారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వం లో కూటమి పాలన విజయ వంతంగా నడుస్తుందని చెప్పారు అనేక సంక్షేమ పథకాలు అమలుతో ప్రజల కు ప్రభుత్వం అండగా నిలు స్తుందని తెలిపారు అలాగే ప్రత్యేకించి విశాఖ అభివృద్ధికి కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారుప్రపంచంలో 100 నగరాలలో అతి వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖనగరం ఉందని తెలిపారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం తన పాలన సాగిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రూ. 4.62 లక్షలు విలువ చేసే చెక్కులను ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శనివారం అందజేశారు. తాళ్లజ్జుల వెంకట సత్య శ్రీ రామ్మూర్తికి రూ. 2 లక్షలు, కర్రి ఎర్రిబాబుకు రూ. 90 వేలు, మహ్మద్ గౌస్ షరీఫ్ కు రూ. 51 వేలు, అనారోగ్యంతో మృతి చెందిన కోరాడ అప్పలరాజు కుటుంబానికి రూ. 51 వేలు, కడియంశెట్టి అన్నపూర్ణ కుటుంబానికి రూ. 40 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు గంటా నూకరాజు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, నాగోతి సత్యనారాయణ, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా రజతోత్సవ పురస్కారాల ప్రధానం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



విశాఖకు చెందిన ప్రతిభా క్రీడా సాంస్కృతిక సంస్థ 25వ వార్షికోత్సవ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ రంగాల్లో నిష్ణాతులకు అవార్డులు బహుకరించారు. ఆదివారం ఉదయం స్థానిక పౌర గ్రంథాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కళా రంగ ప్రముఖులు సన్ మూర్తి, నాంచారయ్య, రమణి, మహేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళా రంగంలో 25 ఏళ్ల ప్రస్థానంలో ప్రతిభా సంస్థ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అనేక కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు అడవి రాజు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కొల్లూరు సత్యనారాయణ, తిరుపతి నాయుడు, గోపి నాయుడు, విజయరమణి, ఎం శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్ పండ, సిక్కోలు సత్యం, అఖిల, కావ్య, శంకర్రావు తదితరులు అవార్డులు స్వీకరించారు. సభలో ఎంవి సుబ్రమణ్యం, పి ఏ భాస్కర్, బైపల్లి సోమేశ్, హేమ సుందర, శాస్త్రీ, శివ జ్యోతి, శారద, శర్మ తదితరులు పాల్గొని ప్రతిభ సేవలను కొనియాడారు.

## విశాఖలో వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ సూసైడ్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖలో సోమవారం విషాదం నెలకొంది. పరవాడ ఫార్మాసిటీలో ఉన్న వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ మంతెన వెంకట సూర్యనాగ వరప్రసాదురాజు సూసైడ్ చేసుకున్నాడు. స్టీల్ ప్లాంట్ ప్రగతి మైదానంలో పాయిజన్ తాగి మరణించాడు. స్టీల్ప్లాంట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలంలో స్కూటీ, పాయిజన్ బాటిల్ గుర్తించారు. అతని మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆపరేషన్ స్వర్ణతో పవిత్ర స్వర్ణముఖి నదికి మహర్దశ

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి, తిరుపతి




చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ నుంచి శ్రీకాళహస్తి గుడి వరకు స్వర్ణముఖి నదికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజినరీలో భాగంగా మహర్దశ వచ్చిందని తుటా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ130 కిలోమీటర్ల పొడవు ఉన్న స్వర్ణముఖి నది వెంబడి వైసిపి హయాంలో భారీగా ఆక్రమ ణలు జరిగాయని దీని పరిరక్షణకు జిఓను తీసుకొచ్చినట్లు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణముఖి నదికి ఇరువైపులా భూములు కబ్జా చేసి అమ్మేశారన్నారు. వంకలు, చెరువులను తప్పుడు పత్రాలతో దోచుకున్నారన్నారు. స్వర్ణముఖినది బఫర్ జోన్ ను పట్టించుకోకుండా కబ్జా చేశారని విమర్శించారు. ఏపిలో మొదటిసారి నది అభివృద్ధికి నడుంబిగించా మన్నారు. ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి నది ప్రక్షాళన చేపట్టనున్నామ న్నారు. నదికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలు, కబ్జాలను తొలగించను న్నామన్నారు. హైడ్రా తరహాలో ప్రత్యేక టీం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నది బఫర్ జోన్ లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నదిలో ఇల్లులు కట్టడం వల్ల రెండేళ్ల క్రితం స్వర్ణముఖి నది వరదలో అపార నష్టం జరిగిందన్నారు. ఇదంతా గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపమనని విమర్శించారు. తుడా, మున్సిపల్, ప్రభుత్వ అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ఆక్రమణలు చేసిన ఎంతటి వారినైనా వదిలేది లేదన్నారు. అక్రమ కట్టడాల బాధ్యతను సీఎం చంద్రబాబు తుడాకు అప్పగిస్తూ జిఓ జారీ చేశారు. 40 కోట్ల రూపాయల తుడా నిధులతో తుమ్మల గుంటలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కట్టారు. ఆ నిధులు పూర్తిగా వృథం అయ్యాయ న్నారు. తుడాలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణా ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. మద్యం స్కాంలో కుడా వాహనాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తుడా నిధులు 270 కోట్లు ఎంపిడిఓ ఖాతాలకు మళ్ళించి దారుణంగా దోచుకున్నారన్నారు. తుడాలో జిరాక్స్ కాపీల దగ్గర నుంచి విమాన టిక్కెట్లు, వాహనాలు అంతా కుంభకోణమేనన్నారు. నాకు, చంద్రగిరి ఎమ్మెల్యే నానికి మధ్య ఎలాంటి విబేధాలు లేవని, మేము కలిసి పనిచేసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం తుడాను నాశనం చేసిందన్నారు. ఒక్క పైసా నిధులు కూడా లేవన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు ఆశించకుండా, తుడా భూములను వినియోగించుకొని నిధుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. నగరంలో కొన్ని స్టార్ హెరీటళ్ల నిర్మాణంకు అనుమతులు ఇచ్చామని, తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడి జయంతి కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కవలకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భముగా మార్కాపురం మార్కండేశ్వర స్వామి దేవస్థానము (శివాలయము) లో బీదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు,సెక్రటరి:మోటపోతుల కిషోర్ కుమార్, ట్రెజరర్: దారా సుబ్బారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కవలకుంట్ల చంద్రసేవ గుప్తా పేదలకు తన వంతుగా ప్రతి ఒక్కళ్ళకు సాయం చేసే వ్యక్తిని అని సమాజంలో ఆయనలాగా అందరూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు పాల్గొన్నవారు.క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు శివాలయం అన్నదాన కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొనడము జరిగినది

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

### రాబోయే రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలు సయ్యద్ ఇమ్రాన్ వెల్లడి


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా వారి పిలుపుమేరకు మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ నాయకత్వంలో పట్టణ కమిటీల ఏర్పాటులో భాగంగా పదో వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించడం జరిగింది అనంతరంమీనా మసీదు దగ్గర షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఉన్నారు ఆ కుటుంబం ఆర్థికపరంగా ఇబ్బందుల్లో అన్నారు అని తెలుసుకొని వీరి యొక్క కుమార్తె పెళ్లి కి ఆ కుటుంబం ఆర్థిక పరంగా సహాయం అడగగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మరియు పెద్దారవీడుత్రిపురాంతకం మండలాల పరిశీలకులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆ కుటుంబానికి 5వేల రూపాయలు చెక్కు రూపంలో తన వంతు ఆర్థిక సహాయం షేక్ ఇస్మాయిల్ భార్య షేక్ హబీబా కు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుజిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాబోయే రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## ఘనంగా వక్కలగడ్డ మల్లికార్జున్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు, మాజీ మున్సి పల్ చైర్మన్ మరియు అమ్మవారి శాల మాజీ అధ్యక్షులు వక్కల గడ్డ మల్లికార్జున్‌జన్మదిన అన్ని పురస్కరించుకొని పట్టణ బిజెపి అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు దుష్యా ల్వాతో, పూలమాల మరియు పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూఎప్పుడు నవ్వుతూ పలకరించి మా అన్నమల్లికార్జున్ నిండునూరేళ్లు.ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు

## మాతృ మూర్తులను గౌరవించడం నేర్చుకోండి..

### రాహుల్ కు హిత బోధ చేసిన. బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రధాని శ్రీ నరేంద్రమోదీ తల్లిపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన రాహుల్ పై రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పోటీలు విధానపరమైన చర్చలకు పరిమితమవ్వాలి కానీ రాహుల్ గాంధీ మాత్రం వ్యక్తిగత స్థాయికి దిగజారి, ఒక గౌరవనీయ నాయకుడి తల్లిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం అత్యంత అవమానకరం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా వుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని విశ్వగురుగా నిలబెట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఈ సమయంలో, ఆయన తల్లి గారిని లక్ష్యంగా చేసుకోవడం రాజకీయ సంస్కార హీనతకు నిదర్శనమని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. ముందు మాతృమూర్తులను గౌరవించడం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. అలాగే అనుచిత వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ గాంధీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దేశ ప్రజల ఆగ్రహానికి గురవుతారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

## దూదేకుల మస్తాన్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం



గుంటూరు అమరావతి హాస్పిటల్ నందు తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామ సర్పంచ్ దూదేకుల మస్తాన్ సెర్వికల్ ఆపరేషన్ చేయించుకొని ఉండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు. మాజి. శాసనసభ్యులు ,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించడం జరిగింది

## రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ శాసనలా సరోజినీ పత్రికా ప్రకటన లో.కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి గారి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఒకటే చెబుతున్నాను మీకు రాజకీయం చేత కాకపోతే రాజకీయం చేయడం మానుకోండి అంతే కానీ ఏది పడితే అది మాట్లాడడం మహిళలను పూజించేఈ దేశము లో ఒక మహిళ అని కూడా చూడకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతు గా ఉపసంహరించుకుని మహిళామతల్లులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం, 2 సెప్టెంబర్, 2025


## సీఎం నారా చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



తెలుగు జాతి చరిత్రను మలుపుతిప్పిన రోజు..చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తి అయ్యాయి.ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.ఎన్నో విమర్శలు, సందేహాల మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒకపక్క పార్టీని, మరో పక్క ప్రభుత్వాన్ని చాకచక్యంగా నడుపుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వమే దిక్సూచి అనే విధంగా తెలుగువారి మనసుల్లో ముద్ర వేయించుకుని, తెలుగుదేశం పార్టీని మూడు సార్లు ఒంటి చేత్తో గెలిపించటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అన్నారు ఎంపీ. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటూ, దేశం కంటే ముందు ఆలోచించే తన విజన్ తో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ దూసుకెళుతున్న ఆయనకు మనందరం అండగా నిలబడితే చాలునని, ఆయన ఎన్నో అద్భుతాలు చేసి చూపిస్తారనీ, అటువంటి నేత దొరకడం మనందరి అదృష్టం అన్నారు. తనలాంటి ఎందరో యువనేతలకు స్ఫూర్తినిచ్చే ఆ మహా నాయకుడు, లెజండరీ లీడర్ మరిన్ని సార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అలంకరించి మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలపాలని కోరుకుంటున్నానని చెబుతూ, శుభాకాంక్షలు తెలియచేసారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనోత్సవాలు

### పోలీసుల బందోబస్తు నడుమ కొనసాగిన నిమజ్జనాలు





ప్రజాభూమి ,వేలేరుపాడు

ఈనెల 27వ తేదీ నా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో కొలువుతీరిన గణనాథులను సోమవారం భక్తిశ్రద్ధలతో, పోలీస్ బందోబస్తు మధ్య, ప్రశాంత వాతావరణంలో పవిత్ర గోదావరి నదిలో నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ విధంగా శివకాశి పురం ,ఎర్రబోరు, రుద్రమ్మకోట, మల్లారం, తదితర గ్రామాలలో కొలువుతీరిన గణనాథులు ఆరు రోజులు పూజలు అందుకొని, ఆరవ రోజు సోమవారం పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనాలు జరిపించుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆ ఆ గ్రామాల భక్త కమిటీలు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలను పాటించారు. అనునిత్యం ప్రతి గణనాథుని మండపాన్ని పోలీసులు పర్యవేక్షించి, తగు సూచనలను భక్త కమిటీలకు అందించడంలో, ఎస్సై నవీన్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ విధంగా ప్రతి మండపంలో ఆదివారం అన్నసంతర్పణ కార్యక్రమాలను భక్త కమిటీలు నిర్వహించాయి. సోమవారం జరిగిన నిమజ్జనోత్సవాలలో భక్త కమిటీలతో పాటు, పోలీసు యంత్రాంగం తమదైన శైలిలో తగువిధంగా దిశ నిర్దేశాలు చేసి ప్రశాంత వాతావరణంలో గణనాథులని నిమజ్జనాలను కొనసాగించడంలో కృతార్థులయ్యారు.

## పరిపాలనా సంస్కరణలలో సంచలనం...చంద్రబాబు నాయుడు ..

ప్రజా భూమి, బుట్టాయగూడెం.

రాష్ట్ర పరిపాలన సంస్కరణలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సంచలనం అని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యి 30 ఏళ్లు అయిన సందర్భంగా మండలంలోని బూసరాజుపల్లి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బొరగం మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన, ముందెన్నడూ చూడని విధంగా పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం.. జన్మభూమి కార్యక్రమంప్రజా చైతన్యం తో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం,బాలికా విద్యకు ప్రాధాన్యం - మహిళలకు దీపం పథకం,కులవృత్తులకు గౌరవం- బిసిలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు,బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు,తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు,విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన,ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు, పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ- గ్రామగ్రామాన రోడ్లు, ఐటీ కి ప్రాధాన్యత -హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు, విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు, విద్యా రంగంలో మార్పులు - 1.80 లక్షల టీచర్ల నియామకం-నాలెడ్జ్ ఎకానమీకి నాంది, స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం- దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం,డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం,స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం,అన్నా క్యాంటీన్ లు,రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, అన్నదాతకు అండ- రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం,నదుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు,రియల్ టైం గవర్నెన్స్ %-% పారదర్శక పాలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చాప రవి, కొవ్వసి శ్రీను, ముచ్చిక, కృష్ణ, కారం సురేష్, సొంద్రు బాబురావు, మడకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అసత్యాలను నమ్మకండి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తాం శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజాభూమి, కామవరపుకోట



అసత్యాలను నమ్మకండి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది చింతలపూడి శాసనసభ్యులు శొంగా రోషన్ కుమార్ అన్నారు.కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేసిన చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అసత్య ప్రచారాలు నమ్మకండి అర్హులైన వారందరికీ పెన్షన్ అందిస్తాము కూటమి ప్రభుత్వం నాయకత్వంలో అర్హుడైన ఏ పెన్షన్ దారులకి కూడా తీసివేయడం జరగదు వైసిపి అబద్ధ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం రీ వెరిఫికేషన్ లో ఏ ఒక్కరి పెన్షన్ విషయంలో అన్యాయం జరగదు, సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమే అని చింతలపూడి శాసనసొంగ రోషన్ కుమార్ పెన్షన్ దారులకు తెలియజేశారు. తడికలపూడిలో వికలాంగులకు అంగవైకల్యం కలిగిన వారికి ఆయన పెన్షన్లు అందజేశారు. ఆయన అందజేసిన పెన్షన్ దారులు కే దుర్గాప్రసాద్, వీరంకి మనీషా, పేరంజ్యోతి చల్లారి అంజలి వీళ్ళకి ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తడికలపూడి మాజీ సర్పంచ్ తూటా లక్ష్మణరావు, మెరుగు సుందర్రావు,బొంతు వెంకటేశ్వరరావు, కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు ఏలూరి హరిబాబు, వెలమటి నాగేశ్వరరావు, బోట్ల రాజు, మోటే పల్లి రామకృష్ణ, సింగారపు హరిబాబు, కుటమీ నాయకులు కార్యకర్తలు మండల, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గంలో 750 కొత్త పెన్షన్లు - మొత్తం 43,999 మందికి లబ్ధి.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్ము అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధిక సంఖ్యలో అర్హులైన వారికి పెన్షన్లు అందేలా కృషి చేస్తోంది. పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించడం మాకెప్పుడూ ఆనందాన్నిస్తుంది. ఈ క్రమంలో పోలవరం నియోజకవర్గంలో నూతనంగా 750 పెన్షన్లు మంజూరు అయ్యాయి. దీంతో మొత్తం 43,999 మంది లబ్ధిదారులు ప్రతినెలా పెన్షన్ పొందుతున్నారు" అని తెలిపారు.ప్రజల సంక్షేమమే తాము చేపట్టిన ప్రతి పథకానికి మూలం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానికులు పెన్షన్ల సంఖ్య పెరగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా వ్యాప్తంగా జోరుగా పింఛన్లు పంపిణీ

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





.సోమవారం ఉదయం ఏలూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్డు,రామకృష్ణాపురం లో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించి నేరుగా పలువురు లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీచేశారు. పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడంపట్ల లబ్దిదారులు తమ సంతోషం వ్యక్తంచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు వివరించారు. సెప్టెంబర్ మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,61,221 మంది పింఛను దారులకు ప్రభుత్వం రూ. 114.13 కోట్లు విడుదల చేసిందన్నారు.సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి సెప్టెంబరు 2వ తేదీ మంగళవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వీరి వెంట నగరపాలక సంస్థ మేయర్ నూర్జహాన్ పెదబాబు , ఈడ చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్, నగరపాలక సంస్థ కార్పొరేటర్ జి ఆదిలక్ష్మి ప్రసాద్,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,నగర కమిషనర్ ఏ.భాను ప్రతాప్,తహశీల్దారు గాయిత్రీ, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ .ఎన్. ఆర్.నాగేశ్వరరావు, మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఆర్ ఎన్ ఆర్ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఇకపై ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా 83695 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు - దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో, పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి స్మార్ట్ కార్డులు అందించి స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ వ్యవస్థలను సైతం మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల అమలును పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టిందని వాటిలో భాగంగానే రేషన్ కార్డు లబ్ధిదారుల కోసం పాత రేషన్ కార్డుల విధానాన్ని మార్చి వారికి క్యూఆర్ కోడ్ కలిగినటువంటి ప్రత్యేక స్మార్ట్ కార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతంగా, మరింత పటిష్టంగా, మరింత పారదర్శకంగా అమలు చేయడానికి సహకారం జరుగుతుందని,అదేవిధంగా ఈ కార్డు పైనున్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా కార్డు లబ్ధిదారులు యొక్క పూర్తి వివరాలు,అదేవిధంగా గతంలో నిత్యవసర సరుకులు ఏ రోజు ఎంత తీసుకున్నారు అనేటువంటి సమగ్ర వివరాలతో పాటు వారికి సంబంధించినటువంటి ఈ కేవైసి పూర్తి అయిందా లేదా అనే సమాచారం కూడా తెలుస్తుందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులైన 83,695 మందికి మంజూరైన రేషన్ స్మార్ట్ కార్డులను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించే విధంగా స్థానిక సచివాలయ సిబ్బందికి బాధ్యతలు కేటాయించడం జరిగిందని వారితోపాటు రేషన్ షాప్ డీలర్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమై ప్రతి ఒక్కరు కూడా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఈ స్మార్ట్ కార్డులను అందించే విధంగా వారికి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు.

## బాల వినాయకుడి ఆలయం వద్ద మహా అన్నదానం

ప్రజా భూమి కిర్లంపూడి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో గణపతి నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా దొడ్డి ముసలయ్య ఇంటి సమీపంలో వెలిసిన బాల వినాయకుని ఆలయం వద్ద బాల వినాయక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కమిటీ సభ్యులు అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేయగా గ్రామంలో ఉన్న వివిధ పార్టీల ముఖ్య నాయకులు,మండల అధికారులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది విచ్చేసి బాల వినాయకుణ్ణి దర్శించుకొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాల వినాయకుని కృపా కటాక్షాలతో వరుసగా ఎనిమిదో సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికి కమిటీ తరపున కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రకాల



ఐటమ్స్ పెట్టుకున్న దొడ్డి శివాజీ,దొడ్డి సత్తిబాబు,తుమ్మల సుబ్బు,ఆళ్ళ వెంకన్నబాబు,ఆడారి లోవబాబు,కర్రి లోవబాబు,దొడ్డి శ్రీను,పసుపులేటి సత్తిబాబు,చిట్టీనీడి ఏసుబాబు,దాడి రమణ బాబు,కోడెల విష్ణు మహేశ్వరరావు,సింగులూరి రాజు, సింగులూరి చిన్నిలతో పాటు సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.కోరిన కోర్కెలు తీర్చే తమ బాల వినాయక స్వామి వారిని శనివారం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగగా నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ సభ్యులు తెలియచేసారు.

## అమీనా పేటలోని అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర కమిషనర్



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు నగరంలోని స్థానిక 32 వ డివిజన్ అమీనాపేట స్టేట్ బ్యాంక్ వద్ద గల అన్నా క్యాంటీన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ ఎ. భాను ప్రతాప్ పరిశీలించారు.సిబ్బంది పనితీరును పరిశీలించారు.భోజనం చేస్తున్న వారిని సిబ్బంది ఏ విధంగా వడ్డిస్తున్నారని,ఆహార పదార్థాల రుచులు గురించి అడిగి తెలుసుకున్నారు.బయట ప్లేట్లు శుభ్రం చేసే సిబ్బందని భోజనం చేసిన వారి ప్లేట్స్ మీరే శుభ్రపరచవలసిందిగా వారికిసూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,వినియోగదారులకు ఏ విధమైనటువంటి అసౌకర్యం కలుగకుండా భోజన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు.

## కమిషనర్ను కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

సోమవారం నాడు ఏలూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కైకలూరు ఎక్స్ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో,ఏలూరు నియోజక వర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ తో కలిసి ముఖ్యనాయకులు అందరూ ఏలూరు మున్సిపల్ కమిషనర్ వారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది.ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం %ఔూ% నెంబర్ 22124/2025 లోని ఏలూరు జిల్లా వైస్సార్సీపీ కార్యాలయము సంబంధించి ఆక్యుపేషన్ సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా కమిషనర్ వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాస్, ఏలూరు జిల్లా బీసీ అధ్యక్షులు నేరుసు చిరంజీవులు , రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి తుమ్మరాడ స్రవంతి,ఏలూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ప్రత్తిపాటి తంబి,కొండ యశ్వంత్, భువనగిరి మధు , పల్లి శ్రీను, బొగాది ప్రభాకర రావు, పాల్గొన్నారు.

## యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి ఆక్రమించిన భూమిని పేద దళితులకు ఇవ్వాలి కోసిరెడ్డి గణేష్ రావు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరంమండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో మూడు సమస్యలపై మహా ధర్నా ఏలేశ్వరం మండలం. ఏలేశ్వరం నగర పంచాయతీ లోగల వై ఆర్ సి. మిగులు భూమి. సర్వే నెంబర్..80.1..81/1..79/3..79/4.. లలో.. య.9.19.. సెంట్లు భూమి. వై ఆర్ సి ప్రాజెక్ట్. బాధిత కుటుంబాల రెండవ సంతానానికి. ఇండ్ల స్థలాలు లేని వారికి. ఇవ్వాలని ఉమ్మడిఆంధ్రప్రదేశ్ హైకోర్టు. ఆశ్రయించగా. W.P.NO.. 29948.OF.2017. సంవత్సరంఆర్డర్ . ఇచ్చి..8.సంవత్సరాలు అయినప్పటికీ. ఏలేశ్వరం మండల్ తాసిల్దారు వారు కలెక్టర్ వారికి ఆర్డీవో వారికి వ్రాశాము అంటూ. కాలయాపన చేస్తున్నారు.సమస్య జె.అన్నవరం. గ్రామం. రెవిన్యూ లో సర్వే 242..243..244..245.లలో.. 26..60 సెంట్లు.. సీలింగ్ ప్రభుత్వ భూమిని వలస భూస్వామి యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి. ఆక్రమించి ఒక సంస్థ పేరు పెట్టి కుటుంబ సభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకు నితెలివిగా అడ్వాన్స్ గా కోర్టుకెళ్లి స్టేటస్కో తెచ్చుకుని ప్రభుత్వాన్ని మోసం చేయడం జరిగింది. దీని విషయంలో ఏలేశ్వరం మండల తాసిల్దారు వారు రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద రిజిస్ట్రేషన్ రద్దు చేయడం కానీ కోర్టుకెళ్లి వెకెట్ చేయించడం కానీ జరగలేదు. దీనిపై అనేకసార్లు నిరసన రూపంలో దరఖాస్తులు పెట్టి చెప్పినప్పటికీ తాసిల్దార్లు ట్రాన్స్ఫర్లు అవడం తప్ప. ప్రభుత్వ ఆస్తిని కాపాడి సమస్యను పరిష్కారం చేయలేదు.ఇది ఉండగా మరో సమస్య జే. అన్నవరం. రెవిన్యూ లో సర్వేనెంబర్ 256..246/1..246/2.. లలో..9..09.. సెంట్లును.. సీలింగ్ భూమిని వలస భూస్వామి మాజేటి వారు ఆక్రమించి. తన సొంత భూమిలో కలుపుకోగా దీనిపై ఏపీ హైకోర్టు. W.P.NO..2423OF2022.. లో ఆర్డర్ 36మంది దళిత పేదలకు ఇవ్వాలని డైరెక్షన్ఇవ్వడం జరిగింది.దీని సమస్య కూడా మండల తాసిల్దారు. వారు కాలయాపన చేసి చివరకు భూస్వామి మాజేటి అనుసర్లు కోర్టుకి వెళ్లేలా చేశారు. దీనిపై ఈరోజు ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తూ ఈ మూడు సమస్యల లిఖితపూర్వకంగా ఎప్పటికీ పూర్తి చేస్తారు. అనేటువంటిది తెలియపరచాలని కోరుతూ..దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలుగంటేడి పెద నాగమణి గుమ్మడి పాదాలమ్మ పాకవెంకటలక్ష్మి గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు సోమల కుశల మసిరపు రాజారావు వల్లి కొండలరావు మాడెంబాబికందుల క్రాంతి కుమార్ ఎద్దు బుజ్జమ్మ గునాపు సాయి కందుల వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

మంగళవారం, 2 సెప్టెంబర్, 2025


## నిండు గోదారిలో కూడా ఆగని పెన్షన్ పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలో ఐదు రోజులుగా గోదావరి శబరి వరదలు సంభవించి, దాదాపు 50 గ్రామాలకు మండల కేంద్రాలకు రాకపోకలు స్తంభించాయి. ఎవరూ ఎటువెళ్లలేని పరిస్తి ఏర్పడింది, ఎందుకంటే చుట్టూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి. అధికారులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండెందుకు జలదిగ్బంధంలో ఉన్న ఆయాగ్రామాల వద్ద అధికారులు నాటు పడవలను ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మండలంలో సుమారు 50 గ్రామాలకు రోడ్లు బ్లాక్ అవ్వడం వలన ప్రజలు నాటు పడవలపై మండల కేంద్రాలకు, రాకపోకలు కొనసాగిస్తున్నారు. సోమవారం సెప్టెంబర్ 1 వ తారీకున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇచ్చు కార్యక్రమము ఉన్నందున మండలంలో ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైన అన్ని గ్రామాలలో ఉన్న పెన్షన్ దారులకు నాటు పడవలపై వెళ్ళి పెన్షన్ ఇచ్చు విదముగా, మండల పరిషత్ అధికారి పి. ఎమ్మానుఎల్ పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలు చేశారు. ఈ నేపధ్యంలో మండల సచివాలయ సిబ్బంది వరద ప్రవాహాన్ని ఎదుర్కొని నాటుపడవలపై జలదిగ్బంధంలో నున్న ముంపు గ్రామలకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు దిగ్విజయంగా అందించారు. దీంతో లబ్ధిదారుల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది, నిండుగోదార్లలో కూడా సాహసోపేతంగా నాటిపడవల పై లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి పెన్షన్ అందించినందుకు అధికారులకు కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెన్షన్లను దిగ్విజయంగా అందించిన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి స్థానిక ఎంపీడీవో ఇమ్మానియల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగామాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టబ్బాయి జయంతి

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం మాజీ శాసన సభ్యులు స్వర్గీయ కుడిపూడి చిట్టి అబ్బాయ్ 77వ జయంతి ని వైసిపి శ్రేణులు సోమ వారం ఘనంగా నిర్వహించారు. అమలా పురం గడియార స్తంభం సెంటర్లో జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిట్టబ్బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ వైసీపీ పార్టీ పార్లమెంట్ పరిశీలకు రాలు జక్కంపూడి విజయలక్ష్మి వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షులు సంసాని వెంకట చంద్రశేఖర్ చిట్టబ్బాయి సతీమణి అరుణ ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు బొమ్మి ఇజ్రాయిల్ జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి నాయకులు రెడ్డి సత్య నాగేంద్రమణి గోవ్వాల రాజేష్ దొమ్మేటి రాము గుత్తుల చిరంజీవి కుడుపూడి భాగ్యలక్ష్మి పీకే రావు వాసంశెట్టి పెదబాబు విత్తనాల ఇంద్రశేఖర్ మట్టపర్తి హరి కముజు రమణ విత్తనాల మూర్తి కుడుపూడి కుటుంబ సభ్యులు కుడిపూడి భరత భూషణ్ బాల లక్ష్మణ్ గోపాల్ శైలజ హారిక పాల్గొన్నారు.

## ఆదిత్యలో అంతర్జాతీయ ఆప్టికల్ సొసైటీ ఆఫ్ అమెరికా ఆప్టికా విద్యార్థి విభాగం

గండేపల్లి ప్రజా భూమి.



గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య విశ్వ ం వి ద్యా ల య ం ం లో అంతర్జాతీయ ఆప్టికల్ సొసైటీ ఆఫ్ అమెరికా ఆప్టికా విద్యార్థి విభాగం ఘనంగా ప్రా ర ం భ వ్వై ం ది. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ డిప్యూటీ ప్రో–చాన్సలర్ విద్యార్థి విభాగ పోస్టర్ను ఆవిష్కరిస్తూ, ప్రస్తుత ప్రపంచంలో ఆప్టిక్స్ మరియు ఫోటోనిక్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ అధ్యాయం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ శాస్త్రీయ కార్యక్రమాలు, పోటీలో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వరంగల్) ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ సౌరభ్ రాయ్ అతిథి ఉపన్యాసం అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్–ఛాన్సలర్లు డా. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్. ఎస్. సురేష్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. జి. చిన్నా రామ్, డా. ఎన్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రేరణ నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## జలదిగ్బంధంలో ఉన్న శ్రీరామగిరి గ్రామస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గత కొన్ని రోజులుగా వరదల్లో చిక్కుకొని విలవిలాడుతున్న శ్రీరామగిరి వరద బాధితులకు, ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను ఎమ్మార్వో సరస్వతి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. తెచ్చిన సరుకులు అందరికీ సరిపోవని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లగా మిగిలిన వారికి కూడా పంపుతామని ఆమె భరోసా ఇచ్చారు. శ్రీరామగిరి కి ప్రయాణం పడవ పైనే వెళ్లవలిసిన పరిస్థితి. యం. ఆర్. ఓ. స్థానిక ఎస్. ఐ. సంతోష్ కుమార్ భారీగా వున్నా వరద నీటి లో వెళ్లి అక్కడ భాదితులకు సరుకులు అందజేశారు. అప్పటికే గ్రామస్తులు భారీగా సరుకులు అందజేసే ప్రదేశం కు చేరుకున్నారు. గ్రామస్తులు ఎమ్మార్వో తో మాట్లాడుతూ కార్డు లేని వారు కూడా సరుకులు ఇవ్వాలని గతంలో కూడా ఇచ్చారని స్థానికులు తెలపగా, దానికి ఎమ్మార్వో అందరికీ సరుకులు ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్కటి బాధితులకు అందజేయడానికి కృషి చేస్తున్నామని, ఎవరు కూడా ధైర్యపడవద్దని అందరికీ సహాయం అందుతుందని ఎమ్మార్వో సరస్వతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, వి.ఆర్. ఓ రామకృష్ణ. స్థానిక నాయకులు, ఉప సర్పంచ్ దుర్గారావు, గుండె పూడి లక్ష్మణరావు, కమ్మిసిచ్చు సత్యనారాయణ, ఆత్మకూరి కాంతారావు, నాలారపు సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆర్థిక భద్రత తో పాటు గౌరవం కల్పించే పథకం

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు బలహీన వర్గాల జీవనోపాధికి తోడ్పడి, ఆర్థిక భద్రతతో, గౌరవ%శీ% కలిగించే సంక్షేమ పథకమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని కొంకాపల్లి గ్రామంలో పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన కన్నె పాముల శాంతి అనే దివ్యాంగురాలుకు రూ 10 వేలు దివ్యాంగ పింఛను ఇంటి వద్దనే అందించారు అదేవి ధంగా, కొల్లు చంద్రకాంతం అనే మహిళకు ఇంటి వద్దనే వృద్ధాప్య పింఛన్ రూ 4 వేలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగు తుండడంతో అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం వ్యక్తమవు తుందన్నారు ఎన్టీఆర్ భరోసా భద్రతా పింఛన్ అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక ప్రతిష్టా త్మక సంక్షేమ పథకమని దీన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలన్నారు వృద్ధులు, వికలాం గులు, వితంతువులు, సింగిల్ మహిళలు, కుల వృత్తిదారులు మరియు ఇతర చేనేత మత్స్యకార బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరు గుతుంద న్నారు. ప్రతినెలా పింఛన్ రూపంలో ఇచ్చే ఆర్థిక సాయం వల్ల బలహీన వర్గాలకు కనీస జీవన భద్రత లభిస్తుందన్నారు..ఆరోగ్య పరిరక్షణ పింఛన్ ద్వారా వచ్చే ఆదాయం, కనీసం మందులు, చికిత్సల కోసం. ఉపయోగపడుతుందన్నారు. ఆత్మగౌరవంతో కుటుం బంపై పూర్తిగా ఆధారపడ కుండా, వ్యక్తులు తాము స్వయంగా కొంతవరకు ఖర్చులు నిర్వ హించగలరన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్లు పేదల కొనుగోలు శక్తిని పెంచి ఆర్థిక ప్రయోజనాలను పెంచు తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయినాథ్ జయచంద్ర గాంధీ, తాహసి ల్దార్ అశోక్ ప్రసాద్ స్థానిక వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన గోదావరి





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గోదావరి శబరి నదులకు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు ప్రభావంతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి సోమవారం నాటికి తగ్గుముఖం పట్టింది. ఆదివారం నాటికి వి ఆర్ పురం మండలం వద్ద 19.76 మీటర్ల ను దాటి డేంజర్ లెవెల్లో ప్రవహించిన గోదావరి సోమవారం సాయంత్రం నాటికి తగ్గుముఖం పట్టి 19.61 మీటర్లకు చేరుకొని నిదానంగా తగ్గుతూ గోదావరి ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలానికి ఎగువన ఉన్న భద్రాచలం వద్ద ఆదివారం రాత్రికి నాటికి 47. 90 అడుగులకు చేరుకొని నిదానంగా తగ్గుతూ ఉన్న గోదావరి, సోమవారం సాయంత్రం నాటికి 44.90 అడుగులకు చేరుకొని అక్కడ వరద ఉధృతి నిదానంగా తగ్గుతూ వస్తుంది. విఆర్ పురం వద్ద తగ్గుతున్న గోదావరి చాలా నిదానంగా తగ్గుతుంది, ఇదిలా ఉండగా గోదావరి వరద ప్రభావంతో మండలంలోని తుష్టివారిగూడెం రామవరం గ్రామాల మధ్య, చింతరేగుపల్లి కన్నాయిగూడెం గ్రామాల మధ్య, పోచవరం ఇప్పురు గ్రామాల మధ్య, శ్రీ రామగిరి సీతంపేట గ్రామాల మధ్య, వడ్డీగూడెం వడ్డీగూడెం కాలనీ గ్రామాల మధ్య వరద ఉధృతి రోడ్లపై నుంచి ఇంకా ప్రవహిహిస్తుంది, దీంతో దాదాపు 40 గ్రామాలు జలదిబ్బంధంలో మగ్గుతూ ఆయా గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఈ మేరకు అప్రమత్తమైన అధికారులు రోడ్లను నిర్బంధించిన వరద ఉధృతి దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను దాటించేందుకు నాటు పడవలను ఏర్పాటు చేశారు. అలాగే వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెండు లాంచీలను కూడా సిద్ధం చేశారు. జలదిగ్బంధంలో ఉన్న శ్రీరామగిరి, చింతరేవుపల్లి, వడ్డీగూడెం, వడ్డీగూడెం కాలనీ గ్రామాలవద్ద రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వారి ఆద్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు.

## మనస్థాపంతో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో బీటెక్ డేటా సైన్స్ రెండో సంవత్సరం చదువుతున్న గుంట్రెడ్డి మనోజ్ (21) విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమన్యం జిల్లా సాలూరు మండలం, దేవ బుచమ్మపేట గ్రామానికి చెందిన గుంట్రెడ్డి మనోజ్ ఆదివారం మధ్యాహ్న సమయంలో కళాశాల బాత్రూంలో ఉరి వేసుకోవడంతో తోటి విద్యార్థులు చూసి అంబులెన్స్ సహాయంతో పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే వైద్యులు అప్పటికే మనోజ్ మరణించినట్లు గుర్తించారు. పోలీసులు వివరాల మేరకు ప్రేమ వ్యవహారంతోనే మనోజ్ మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ ఐ యువి శివ నాగబాబు తెలిపారు.

## సామజిక భద్రతా కోసమే పింఛన్ పంపిణి చేస్తున్నాం

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న సామజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం, శరభవరం గ్రామంలో పాల్గొని అవ్వా తాతలకు పింఛన్లు అందించిన శాసనసభ్యరాలు వరుపుల సత్య ప్రభ రాజా పింఛన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగితే ఒకటవ తేదీ ఉదయమే మాకు అందుతున్నాయని, కూటమి ప్రభుత్వ పాలన బావుందని వారంతా సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ల పై వైసీపీ అసత్య ప్రచారం మానుకోవాలని, అందరికి పింఛన్లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డియే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో ప్రాజెక్ట్ మహాసభ స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐటియు జిల్లా ఆధ్యక్షులు డి శేష బాబ్జి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి, సిఐటియు మండల కార్యదర్శి కుంచే చిన్న లు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడిల 42 రోజుల సమ్మె పోరాటం క్రమంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగన్వాడీల పోరాటానికి మద్దతు తెలుపుతూ తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని,శ్రమకు తగ్గ వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలల గడుస్తున్న నేటికీ సమస్యల పరిష్కరించడంలో,సమ్మె కాలపు ఒప్పందలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పనిచేయిని స్మార్ట్ ఫోన్ చేతికిచ్చి తమను అనేక యాప్ లో పని చెయ్యాలని చెప్పడంతో అంగన్వాడిలు తిరిగి ఆ ఫోన్లు సదరు అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. ఒక నెలలో కొత్త మొబైల్ లు ఇచ్చేలాగా చర్యలు చేపడతామని ప్రభుత్వ తరపున హామీ ఇచ్చారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పిఠాపురం ప్రాజెక్ట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా దడాల పద్మ, కుంచే చిన్న,అధ్యక్ష కార్యదర్శులుగా జి విజయశాంతి, డి తులసిదేవి,కోశాధికారిగా రామలక్ష్మి, ఉపాధ్యక్షులుగా నళిని,డి సత్యవతి,ఆర్ బేబీ,గంగా లక్ష్మీ,సహాయ కార్యదర్శులుగా ప్రజావాణి,వెంకటలక్ష్మి,ప్రభావతి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గొల్లప్రోలు కార్యదర్శి నందీశ్వరరావు, అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు

## చేనేతకార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి అమలాపురం

చేనేతకార్మికులను ఆదుకున్నదే తెలుగుదేశం పార్టీ అని కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి అనేక పథకాలు చేపడుతుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు.ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో చేనేత సహకార సంఘ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జిల్లా తెలుగుమహిళాఅధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి మాజీ జడ్ పి టిసి ఆక్వా డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ అమలాపురం మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, నాగిరెడ్డి సత్తిబాబు, చీకట్ల ఏసు పుల్లయ్య నాయుడు మంథా ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మెడికల్ క్యాంప్



ప్రజాభూమి అమలాపురం

డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురష్కరించుకుని ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో సోమవారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసారు.ఉచితమెడికల్ క్యాంపును అమలాపురం శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు గన్నవరం శాసనసభ్యుడు గిడ్డి సత్య నారాయణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈకార్యక్రమాన్నిపార్టీ సీనియర్ నేతలు ఆకుల సూర్యనారాయణ మూర్తి ఆకుల బుజ్జి చిక్కం సుధా సూర్యమోహన్ ఆధ్వర్యంలో స్థానిక నిమ్మకాయల చిన్నరాజప్ప కల్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు ఇసుకపట్ల రఘుబాబువాకపల్లి ఈశ్వరీ సత్యనారాయణ సాకారాంబాబు అరిగెల నానాజీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## వరద తాకిడి ప్రాంతాల లో ఆరోగ్య శాఖాధికారి పర్యటన



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతలు పాసర్లపూడి, అప్పనపల్లి గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా. యం.దుర్గారావు దొర సోమవారం పర్యటించారు. ఆ ప్రాంతం లో నెలలు నిండిన గర్భవతులను ఏరియా హాస్పిటల్ కి తరలించారు.అలాగే బెడ్ రీడన్ రోగులు ను సురక్షతా ప్రాంతలకు వెళ్ళవలసింది గా సూచించారు,పాశర్లపూడి లో వరద నీటిలో ఇంటి వద్ద ఉన్న కారాడి బాగ్యావతి అనే గర్భావతిని ఏరియా హాస్పిటల్ కి తరలించారు.అన్ని శిభిరాలు వద్ద పాముకాటుకు, కుక్కకాటుకు అత్య వసర మందులు అందుబాటులో ఉండాలని సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని ఆదేశించారు. వీరి తో డా భారత లక్ష్మి అడిషనల్ డి ఎం హెచ్.ఓ ,వైద్య సిబ్బంది ఉన్నారు.

## పింఛన్లతో నిరుపేదలకు భరోసా

### ఎమ్మెల్యే జ్యోతుల

ప్రజాభూమి గండేపల్లి .

ప్రతి నెల ఒకటో తేదీన నిరుపేదల ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ కూటమి ప్రభుత్వం నిరుపేదల కళ్ళల్లో ఆనందం నింపుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.సోమవారం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని మంచానికే పరిమితమైన తాండ్రంగి వీర బ్రహ్మానందం, అనుకూల విజయ్ కుమార్, పంచకట్ల కాటమరాజు లకు ఇంటింటికి వెళ్లి 15 వేల రూపాయలు పింఛన్ సొమ్ములను అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు,అడబాల భాస్కరరావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కంటిపూడి సత్యనారాయణ,తెలగ రెడ్డి భద్రరావు,బొల్లం రెడ్డి రామకృష్ణ, బలిరెడ్డి గంగరాజు, శీలామంతుల వీరబాబు, ఎంపిడిఓ కర్రి చందర్రావు,యర్రంశెట్టి బాబ్జి,రామకుర్తి నరసింహ,కొల్లి త్రిమూర్తులు,చింతపల్లి భద్రం, సింగులూరి రాం దీపు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

### మంగళవారం, 2 సెప్టెంబర్, 2025

## 521 మందికి అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 367వ రోజులుగా మధ్యాహ్నం వేళల్లో ఆకలిగా ఉన్న బాధితులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 521మందికి నిత్య అన్నసంతర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సద్గురు యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ మాట్లాడుతూ, కైవారం తాతయ్య ఆశీస్సులతో ఆకలిగా ఉన్న బాధితులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో భోజనాన్ని అందించడం జరుగుతోందన్నారు. దాతలు సహకరిస్తే అన్నదాన సత్రాన్ని కూడా నిర్మించనున్నట్లు రవిశంకర్ తెలిపారు. అన్నదానానికి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు కుమారులు 50 కిలోల బియాని అందించినట్లు తెలిపారు. వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లన్న పాల్గొన్నారు.

## మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

### -ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ఈ నెల 4వ తేదీ గురువారం జరిగే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి మద్యం వ్యాపారం బంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న బార్, రెస్టారెంట్లతో పాటు మద్యం దుకాణ నిర్వాహకులు బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎలాంటి మద్యం వ్యాపారాలు నిర్వహించరాదన్నారు. అదే విధంగా పట్టణవాసులు కర్ణాటక రాష్ట్రం మద్యం కలిగి ఉన్నా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 65 వేల రూపాయలు పలికిన విఘ్నేశ్వరుని లడ్డు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని రాఘవేంద్ర స్వామి వీధిలో ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ని మండపం వద్ద లడ్డు వేలంపాట సోమ వారం నిర్వాహకులు నిర్వహించారు. ఈ వేలం పాటలో పెద్ద లడ్డు 65000 రూపాయలకు ఆదిరెడ్డి, చెన్నూరు కార్తీక్ లు,చిన్న లడ్డు నిరూప 31,500 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డు వేలం పాట లో దక్కించుకోవడం వల్ల ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మా నమ్మకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వినాయకుడి లడ్డు వేలంలో 63,500 దక్కించుకున్న...నామ కుల్లాయప్ప



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం కొత్తపేట రాంనగర్ 39 వార్డ్ నాలుగు రోడ్ల సమీపంలో ఆధ్వర్యంలో వినాయకుడు లడ్డు వేలంలో ఆగస్టు 31న ఎంతో వైభవంగా వేలం నిర్వహించడం జరిగింది.ఈ వేలంలో స్థానిక భక్తులు,గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జరిగే లడ్డు వేలాన్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపుతారని కమిటీ సభ్యులు తెలిపారు.ఈసారి లడ్డు వేలంలో 63,500 రూపాయల కు నామ కుల్లాయప్ప వేలంలో దక్కించుకున్నారు అని వారు తెలిపారు.ఈ వేలం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కిడ్నీ తో బాధితుడు రాజుకి నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం మండల పరిధిలోని వెంకట తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణ కి 3, సంవత్సరాల నుంచి పక్షవాతం వారి కుమారుడు రాజు,కి కిడ్నీ ప్రాబ్లం వల్ల ఆర్థిక పరిస్థితి బాగాలేదని సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే రక్త బంధం ట్రస్టు రజిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ వాసులు బండారు సూర్యనారాయణ ఆర్థిక సహకారంతో ఒక నెలకు సరిపడే సరుకులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేతా లోకేష్ మాట్లాడుతూ, ఈరోజు నారాయణ,రాజు, వారి కుటుంబ పరిస్థితి చూసి చాలా బాధగా అనిపించింది. సమాజ శ్రేయస్ కోసం మా మిత్రులు బండారు సూర్యనారాయణ తన వంతు గా సహకారం సరుకులు సహాయం గా అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. కన్నా వెంకటేష్, మాట్లాడుతూ, నారాయణ,రాజు, వారి కుటుంబ పరిస్థితి చాలా బాధ కలిగించింది ఇంకా ఎవరైనా దాతలు దయచూపి వారి కుటుంబానికి సహకారాలు అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు కేతా లోకేష్, చిప్పల చంద్రశేఖర్, హేమలత,శ్రీలత, కన్నా వెంకటేష్, లక్ష్మణ్, అనసూయమ్మ, పాల్గొన్నారు.

## గణేశ ఉత్సవాల్లో నృత్యకారులకు బహుమతులు

### -మత సామరస్యం చాటిన హిందూ, ముస్లిం, క్రైస్తవులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వినాయక చవితి సందర్భంగా హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద పలువురు ముస్లిం, క్రైస్తవులు చాటుకున్నారు. హిందూపురం పట్టణంలోని కోటలో శ్రీ విష్ణు వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన లో పాల్గొన్న నృత్య కళాకారులకు గణేశ ఉత్సవాల్లో నృత్యకారులకు హిందూ,ముస్లిం, క్రైస్తవులు సంయుక్తంగా పురస్కారాలు అందజేసి మత సామరస్యాన్ని చాటారు. భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్, యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామ్మూర్తి, కోట గాయ్స్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాల గంగాధర తిలక్ స్వాతంత్ర్య పోరాటం లో హిందువులలో దేశభక్తి పెంపొందించడానికి హిందువులను స్వాతంత్ర్య ఉద్యమం లో సంఘటితంగా ఒక్క తాటి పైకి తేవడానికి గణేష్ మహోత్సవం, శివాజీ ఉత్సవాలను ప్రారంభించారని తెలిపారు. దేశభక్తి ఐక్యత సంఘటితంగా హిందువుల దేశభక్తిని సమీకరించి ఉద్యమ రూపంలో బ్రిటిష్ వారిని ఎదురొన్నారని, ప్రస్తుతం అదే పంథాలో హిందువులు ఒక్కటై దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత, మత సామరస్యం, పరమత సహనం, సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం కోసం అఖండ భారతం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా వినాయక మండలి ఆధ్వర్యంలో కల్లూరు ఉమర్ ఫారూఖ్, ఖాన్ లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామ్మూర్తి ని దుశ్శాలువతో జ్ఞాపికలతో సత్కరించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సామాజిక సేవకులు సామరస్యాన్ని పరమత సహనాన్ని సోదర భావాన్ని ఆచరణాత్మక అడుగులు వేయటం పట్ల స్థానికుల అభినందించారు.

## క్రమశిక్షణకు మారుపేరు టిడిపి

### -కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు -ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సిద్ధాంతాలు కలిగిన తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోందని ఆ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. సోమవారం హిందూపురం పట్టణ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తీసుకువస్తున్నారని, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా అందరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ముఖ్యంగా వైకాపా పార్టీ అనవసరంగా అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తోందని, అలాంటి వాటిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. అనాదిగా తెలుగుదేశం పార్టీ హిందూపురం కు పెట్టని కోటగా ఉంటోందని, దాన్ని అలాగే కొనసాగించేందుకు నిబద్ధత కలిగిన కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఎక్కడ ఉన్నా అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా నాయకులు దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, నెట్టప్ప, జె పి కే రాము, పరిమళ, డైమండ్ బాబా, ఆర్.ఎం.ఎస్. షఫీవుల్లా, భాస్కర్, అమర్నాథ్, చంద్రమోహన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేద్దాం

### -అధికారుల సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురంలో ఈ నెల 4వ తేదీ గురువారం పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అధికారులు అందరూ సమన్వయంతో విజయవంతం చేద్దామని పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేష్ అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిమజ్జన కార్యక్రమంపై సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులు నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన పనుల గురించి సబ్ కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా పోలీస్ శాఖ ఇచ్చిన రూట్ మ్యాప్ అనుసరించి వినాయక శోభాయాత్ర నిర్వహించాలన్నారు. దీనిని ఎవరూ అతిక్రమించినప్పటికీ ఆ ఉత్సవ కమిటీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. రవాణా శాఖ అధికారులు శోభాయాత్రలో పాల్గొనే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కాలం చెల్లిన వాహనాలు అయితే వాటి అనుమతులను రద్దు చేయాలన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారే వాహనం నడిపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వాహనానికి ఇద్దరు డ్రైవర్లు ఉండే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు శోభాయాత్ర జరిగే రోడ్లలో ఎక్కడ గుంతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ రూట్ లో స్పీడ్ బ్రేకర్లు ఉంటే వాటిని తొలగించాలని సూచించారు. నిమజ్జనం జరిగే గుడ్డం కోనేరు వద్ద మూడు క్రేన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు మత్స్య శాఖ తో అనుసంధానం చేసుకొని గజ ఈతగాళ్లను సిద్ధంగా పెట్టుకోవడం తోపాటు జాకెట్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకుని, తగిన వైద్య ఆరోగ్య సిబ్బందిని నిమజ్జనం కోసం నియమించాలన్నారు. అంబులెన్స్ సైతం సిద్ధంగా పెట్టుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఆసుపత్రులు ఉండే ప్రాంతాలు మినహాయించి శోభయాత్ర జరిగే మిగిలిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి, శోభ యాత్ర ముగిసిన వెంటనే విద్యుత్ సరఫరాను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం సాయంత్రం నుంచి పట్టణంలో మద్యం విక్రయాలు జరపకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్, ఎంపిడిఓ సరస్వతి, పట్టణ సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, ఆయా శాఖల అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిమజ్జన శోభాయాత్ర, మిలాద్ - ఉన్- నబీ వేడుకలు నిర్వహించుకోవాలి

### -మత పెద్దలతో సమావేశంలో జిల్లా ఎస్పీ-గుడ్డం కోనేరు పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ఈ నెల 4న జరిగే గణేష్ నిమజ్జనం శోభయాత్ర, 5న జరిగే మిలాద్– ఉన్–నబీ పండుగను అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. ఈ నెల 5న జరిగే మిలాద్– ఉన్–నబీ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. ఈ నెల 4న గణేష్ నిమజ్జన శోభాయాత్ర , 5న మిలాద్ – ఉన్- నబి పండుగను అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఇందుకు సంబంధించి తగిన బందోబస్తు సిద్ధం చేశామన్నారు. నిమజ్జనం సందర్భంగా శోభయాత్ర వెళ్లే ప్రధాన రూట్లను పరిశీలించారు.స్కూటర్ ర్యాలీని ప్రారంభించి ఏపీఎస్పీ ప్లటూన్ బలగాలతో జిల్లా ఎస్పీ పోలీస్ కవాతు నిర్వహించారు.అనంతరం నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా విగ్రహాలను నిమజ్జనం చేసే గుడ్డం కోనేరు ఎస్పీ పరశీలించి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై జాగ్రత్తలు బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ కేవీ మహేష్, సీఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, జనార్ధన్ , ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిమజ్జనంలో అపశృతి -ట్రాక్టర్ అదుపుతప్పి ఒకరు మృతి

### -పలువురికి గాయాలు -పరామర్శించిన మంత్రి సవిత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లిలో వినాయక నిమజ్జనం ఊరేగింపులో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి గ్రామంలో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జరిగిన ఊరేగింపులో ట్రాక్టర్ అదుపు తప్పి దూసుకెళ్లడంతో గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మారుతి మృతిచెందగా మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే గాయపడ్డ బాధితులను చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సవిత వెంటనే స్పందించారు. హుటాహుటిన ఆమె హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన బాధితులను పరామర్శించి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె వైద్యులతో మాట్లాడి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రి సవిత మృతి చెందిన మారుతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మారుతి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన మారుతి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. మంత్రి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా.




ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరుమండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో సోమవారం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి,బాలు అధ్యక్షతన గ్రామ సచివాలయం వద్ద ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ ధర్నా చేయడం జరిగినది.ఈ కార్యక్రమమునకు మండల సిపిఐ కార్యదర్శి %ణ%, పెద్దయ్య పాల్గొని మాట్లాడుతూ!పుట్లూరు మండలం లోని తక్కళ్లపల్లి ఎస్సీ కాలనిలపై సంబంధిత అధికారులకు చిన్నచూపు ఎందుకు? కాలనీలోని తూర్పు పాల్యం పరమటి పాల్యం లో సైడ్ కాలువలు లేక చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు కుంటల వలె కాలనీలో ఉంటున్నాయి. ఈ వర్షాకాలంలో దోమ కాటు వల్ల సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కావున వెంటనే ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసి మురికి నీరు నిలబడకుండా చేయాలి. అలాగే ప్రభుత్వం నిర్మించిన నీటి ట్యాంకులు వృధాగా ఉన్నాయి. ట్యాంకు పక్కలో ఉన్న బోరును మరమ్మత్తులు చేసి ప్రభుత్వ ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులకు నీరు అందించాలి, కాలనీ వ్యాప్తంగా వీధిలైట్లు లేక చీకటి పడిందంటే కాలనీవాసులు ఇండ్లలో నుంచి బయటికి రావాలంటే భయభ్రాంతులు చెందుతున్నారు. ఎందుకంటే కాలని వ్యాప్తంగా ఎక్కడ చూసినా కంపచెట్లు వేపుగా పెరిగి ఆ కంపచెట్ల నిండా విషపురుగులు (పాములు) తిరుగుతుండడంతో చీకటి పడితే కాలనీ వాసులు బయటకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే వీధిలైట్లు బిగించి కాలనీలో ఉన్న కంపచెట్లు తొలగించి కాలనీవాసులను ఆదుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. లేనిపక్షంలో కాలనీవాసులతో కలిసి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని సంబంధిత అధికారులను హెచ్చరిస్తూ సచివాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగినది.

ఈ కార్యక్రమంలో వెంకటశివ,ఓ.ఓబులపతి, నడిపి నారాయణ, వెంకటేష్,పాండు, నాగరాజు, ప్రభాకర్, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం సంతమార్కెట్‌లో కార్మిక భవన నిర్మాణానికి విరాళం

### - బీజేపీ 8వ వార్డు ఇంచార్జ్ జూటూరు వెంకటేష్ ఉదారత

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




సంత మార్కెట్ పరిసర ప్రాంతాల్లో శ్రమజీవుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిర్మాణం జరుగుతున్న కార్మిక భవనం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఈ భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం స్థానిక కార్మికుల్లో సంతోషాన్ని కలిగించింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ కల నిజం అవుతున్నందుకు కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ 8వ వార్డు ఇంచార్జ్ జూటూరు వెంకటేష్ సమాజ సేవ పట్ల తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేస్తూ, కార్మిక భవన నిర్మాణానికి ?10,000 విరాళం అందజేశారు.ఈ విరాళాన్ని ఆయన కార్మిక సంఘం ధర్మవరం అధ్యక్షులు మేకల బాబు,కార్యదర్శి ముకుందా మరియు కమిటీ సభ్యుల చేతికి అందజేశారు. కార్మిక సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, ధర్మవరం సంతమార్కెట్ పరిసర ప్రాంతాల్లోని శ్రమజీవులకు తమ సమస్యలను చర్చించుకునే,ఒక చోట సమావేశమయ్యే, విశ్రాంతి తీసుకునే సౌకర్యం చాలా అవసరం.ఈ అవసరాన్ని గుర్తించి,రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో కార్మిక భవనం నిర్మాణం ప్రారంభమవడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాగే స్థానిక నాయకులు జూటూరు వెంకటేష్ ముందుకు వచ్చి సహకారం అందించడం మాకు మరింత స్ఫూర్తినిస్తుంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జూటూరు వెంకటేష్ మాట్లాడుతూ,శ్రమజీవుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యకు నేను ఎప్పుడూ తోడుగా ఉంటాను. సంతమార్కెట్ పరిసరాల్లోని కార్మికుల కష్టాలు తగ్గించడానికి కార్మిక భవనం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు సహకారం ఎప్పుడూ అందిస్తాను అని తెలిపారు.కార్మిక సంఘం నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు అందరూ కార్మిక భవన నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు




ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు అత్యంత వైభవంగా భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని గరుగు వీధి, వడ్డే వీధి తదితర ప్రాంతాల లో వినాయక నిమజ్జనాలు శోభాయాత్రలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. వినాయక విగ్రహాలను భక్తులు గాన, బజానాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులు, ప్రత్యేక కుంటలలో నిమజ్జనం చేశారు. ఉదయం నుంచే భక్తులు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చారు. వినాయక స్వామి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఐశ్వర్యం, సంతోషం నిండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, పురుషులు, పిల్లలు, సైతం నిమజ్జనంలో పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు పూర్తి చేశారు. నిమజ్జనం కోసం పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ విభాగం వాహనాల రాకపోకల కోసం మార్గ దర్శకాలు చేపట్టారు. వినాయక మండపాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధలతో, ఉత్సాహ, ఉల్లాసాలతో విజయవంతంగా ముగిసింది.

## మిట్ట మల్లేశ్వరునికి విశేష పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాతన మైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మిట్టమల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా తెల్లవా రుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర ,శివ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభి షేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనామావళి, భస్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్ట మల్లే శ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకు లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణ తొలగింపుకు శ్రీకారం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడపజిల్లా పోరుమామిళ్ల మండలం లోని రంగసముద్రం చెరువులో ఆక్రమణల తొలగింపు పనులు నీటి సంఘం చైర్మన్ చెరుకూరి వీర చెంద్రాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న దన, కండ,రాజకీయ బలానికి, భూ మాయలకు అడ్డేవ్వరోస్తారని వచ్చినా తట్టుకోగలరా, అనే ధైర్యం తో యథేచ్ఛగా ఆక్రమించి భూము లు తయారు చేసి, పంటలు సాగుచే స్తున్న విషయాలను రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మన్ చెరుకూరి వీర చెంద్రాయుడు జిల్లాకలెక్టర్ ,ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, లోకేష్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు మంత్రులకు అనేక పర్యాయాలు లెక్కలేనన్ని అర్జీలు సమర్పించారు. దీంతో కలెక్టర్ ఆక్రమణల తొలగిం పుకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో చైర్మన్ వీరచెంద్రాయుడు చెరువు చుట్టూ ట్రెంచింగ్ చేసేందుకు పనులు ప్రారంభించారు.

## వినాయక చవితిని పురస్కరించుకుని యోగా బృందంచే క్లాసికల్ డాన్స్ మరియు జానపద నృత్య ప్రదర్శన యోగా ప్రదర్శన

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం 14వ వార్డ్ వంగల వారి వీధి పుల్లయ్యకాలువ, రేషన్ డిపో ప్రక్కన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు జనసేన నాయకులు వనం వీరబాబు ఆర్థిక సహకారంతో యోగా గురువు సత్యప్రియ బృందంచే క్లాసికల్ డాన్స్ మరియు జానపద నృత్య ప్రదర్శన, యోగా ప్రదర్శన కార్యక్రమాలు జరిపించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రదాయబద్ధంగా సాంప్రదాయపద్ధంగా హిందూ తత్వాన్ని పెంపొందించే విధంగా సాంస్కృతి జానపద కలల నైపుణ్యతను విశిష్టతను చాటే విధంగా కార్యక్రమం నిర్వహించారని ఇది చాలా ఆనందదాయకమైన అన్నారు. అనంతరం కళాకారులూ అందరికీ జనసేన నాయకులు వనం వీరబాబు సతీసమేతంగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తం రమేష్, పైలా వాసు,నల్లా గోపాలకృష్ణ, సూరిబాబు,అంకం చక్రరావు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించండి శాశ్వత పరిష్కారం చేయండి

### మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట చెరువుకు శాశ్వత ప్రాతిపదిక పైన ఒంటిమిట్ట చెరువు పంపింగ్ హౌస్ నుండి కోటపాడు కనుమ వరకు ఇనుప గొట్టాల ద్వారా నీ రు అందించేందుకుగాను వెంటనే 11 కోట్ల రూపాయలు మొత్తాన్ని మంజూరు చేయించి రైతాంగాన్ని ఆదుకొని ఈ రబీ సీజన్ కు ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ కొమర వెంకట నరసయ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఈరోజు రాజంపేట పట్టణంలో హెలిప్యాడ్ వద్ద వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఏడది ఏప్రిల్ 12 తారీఖున ఒంటిమిట్ట బ్రహ్మోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రజలు చేసుకున్న విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు ద్వారా శాశ్వత ప్రాతిపదికపై ఒంటిమిట్ట చెరువుకు ఇనుప గొట్టాల నిర్మాణం చేపట్టి ఒంటిమిట్ట మండలంలో రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది.ఈ మేరకు తగిన నిధులు కేటాయించాలంటూ టిటిడి వారికి ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. సీఎం ఆదేశాల మేరకు టీటీడీ వారు కొంత మొత్తాన్ని కేటాయించి ఒంటిమిట్ట చెరువు కు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు గాను ఒక పూర్తి స్థాయి ఇంజనీరింగ్ నివేదికను ఇప్పటికే తయారు చేయడం జరిగింది. అలాగే ఒంటిమిట్ట చెరువు పూర్తి విస్తీర్ణాన్ని కొలతలు కూడా వేయడం జరిగింది. రబి సీజన్ దాటిపోతే రైతులు పంటలు సాగు చేసుకోలేరని కనుక ఈరబి సీజన్ పూర్తి కాకమునుపే ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపాలని వినతి పత్రంలో కోమరా వెంకట నరసయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే చెరుకు నీరు అందించే పని పూర్తి చేయాలని ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు అప్పటికప్పుడు ఆదేశించడం జరిగింది. ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన వారిలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య ఉన్నారు.

## డ్రైవర్స్ డే ప్రకటించాలి

### - జనసంచారంలో మాకు ఒకరోజు సెలవు కావాలి
### - సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ వై జయరాం రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియే షన్ ప్రెసిడెంట్ వై జయరాం అధ్యక్షతన డ్రైవర్ల ఆధ్వర్యంలో సోమవారం పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగళ్ళ సర్కిల్ వద్ద మాకంటూ ఒక గుర్తింపు రోజు కావాలి అది డ్రైవర్ల దేగా ప్రకటించా లని, జనసంచారంలో మాకు ఒకరోజు సెలవుగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యాన్ని నియం త్రించిన వారమవుతావని, డ్రైవర్లు డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందని జయరాం రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమా లకు ముఖ్య అతిథులుగా పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ట్రాఫిక్ ఏఎస్ఐ చంద్రశేఖర్ లు హాజరై పూలంగళ్ల సర్కిల్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవర్ డే గా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకోవడం మంచిదేనని, జనసంచారంలో డ్రైవర్ల కంటూ ఒకరోజు సెలవు దినముగా ప్రకటిస్తే ఆరోజు వాతావరణ కాలుష్యం కొంతవరకు తగ్గుతుందని, ప్రతి డ్రైవరు ప్రతిరోజు 8 గంటల మాత్రమే డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, డ్రైవర్లుప్రయాణికుల గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడమే కాకుండా వారి పట్ల సామాజిక బాధ్యతతో మెలగాలని, ప్రయాణ సమయాలలో చెడు వ్యసనాలకుదూరంగా ఉండాలని, డ్రైవర్ల పాత్ర కీలకమైనదని, ప్రతి వాహనానికి డ్రైవర్ కి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఏదైనా అనుకోకుండా ప్రమాదం సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు.డ్రైవర్లలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు 'డ్రైవర్స్ దే'ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ వై బసిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ జి శివ కిషోర్ రెడ్డి, ప్రొద్దుటూరు వరలక్ష్మి డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, పులివెందుల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షల తో వ్యక్తి పై దాడి

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని పాత సంత మార్కెట్లో పాత కక్షలు మనసులో పెట్టుకొని కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తి పై నాగరాజు యాదవ్ దాడికి పాల్పడ్డారు. దీంతో కృష్ణయ్య యాదవ్ కు తలకు తీవ్ర గాయాలయ్యా యి. ఎస్సై విష్ణు నారాయణ కథనం మేరకు కృష్ణయ్య యాదవ్, నాగరాజు యాదవ్ ల మధ్య ఒక ఇంటి విషయమై తగాదాలు ఉన్నాయి. గతంలో నాగరాజు యాదవ్ పై కృష్ణయ్య దాడి చేసి గాయపరిచారు. ఇది మనసులో పెట్టుకున్న నాగరాజు యాదవ్ సోమవారం పింఛన్ డబ్బుల కోసం పులివెందులకు వచ్చి పాత మార్కెట్ లో మద్యం సేవిస్తూ ఉన్న విషయాన్ని నాగరాజు గ్రహించి, నాగరాజు అక్కడికి చేరుకొని అతనిపై దాడి కి పాల్పడ్డారు. ఈ దాడిలో కృష్ణయ్య యాదవ్ కు తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసుల సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుప త్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కృష్ణయ్య యాదవ్ కు ఎలాంటి ప్రమాదం లేదని ఎస్సై తెలి పారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియా ల్సి ఉందని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. అంతకుమునుపు డిఎస్పి మురళి నాయక్, రూరల్ సీఐ రమణ ఆస్పత్రికి వెళ్లి సంఘటనపై ఆరా తీశారు.

## చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీరంగనాథ స్వామి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజా ఉత్సవాలలో భాగంగా సోమ వారం స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమతుడైన శ్రీ రంగనాథ స్వాముల వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అర్చనలు చేశారు. అంతకు మునుపు స్వామివారి మూలవిరాట్ కు ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీ కర్ రెడ్డి,ఈవో వెంకటరమణ ఆలయ సిబ్బంది విజయ్ కుమార్, పురుషోత్తం ఆలయ ధర్మకర్తలు ఉభయదారులు,భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందులకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### జగన్మోహన్ రెడ్డిని కలిసిన పలువురు వైకాపా నాయకులు
### అందరిని ఆప్యాయంగా పలకరించిన వైయస్ జగన్

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత మూడు రోజుల కడప జిల్లా పులివెందుల పర్యటన లో భాగంగా సోమవారం సాయంత్రం పులివెందుల కు చేరుకు న్నారు. జగన్మోహన్ రెడ్డి సోమవారం సాయంత్రం బెంగళూరు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో ఐదున్నర గంటలకు పులివెందులకు చేరుకున్నారు. అనంతరం ఆయన కాన్వాయ్ భాకరాపురంలోని మాజీ సీఎం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ నుండి రోడ్డుకు ఇరువైపులా వైకాపా నాయకులు కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్యాంప్ ఆఫీసులో ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని తండ్రికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పులివెందుల క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని అక్కడనుండి లింగాల మండలం అంబకపల్లె గ్రామ సమీపంలోని గంగమ్మకుంటకు జలహారతిఇవ్వనున్నారు.అనంతరం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ లో పాల్గొం టారు. ఆయనతోపాటు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోషకరం

### డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమేష్ బాబు నిర్వహిం చడం చాలా సంతోషమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ అన్ని రకాల క్యాన్సర్ వ్యాధులను ముందుగా గుర్తించి చికిత్స చేసుకోవడం ద్వారా మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు అని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారించేందుకు ముందుగా తీసుకోవాల్సిన పరీక్షలు గురించి వివరించారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం వలన గ్రామీణ ప్రాంతంలో వైద్యులకు ఉపయోగకరమని డాక్టర్ కళ్యాణ్ పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రమేష్ కి డాక్టర్ కళ్యాణ్ అభినందనలు తెలియజేసి దృశ్యాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ శశివర్ధన్, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ జనార్దన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మృదుల, డాక్టర్ జయరాం, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సునీల్ పాల్గొన్నారు.

## అనాదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారం అవసరం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఏదిక్కు మొక్కు లేని అభాగ్యులకు, అనాదలకు, ప్లాట్ పారంపై పడివున్న వారి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలిపి నడుద్దామని సమాజ సేవకులు, మన్నూరు చారిటబుల్ ట్రస్ట్ అధినేత, సీనియర్ జర్నలిస్ట్, ల్యాబ్ రామమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాశినాయన మండలంలోని వివేకానంద సేవా ఆశ్రమంలో,అనాదల మధ్యఆయన జన్మదినవేడుకలు జరుపుకున్నారుఈసందర్భంగా అనాదలకు అన్న దానం చేసి,పండ్లు,స్వీట్స్ పంచి పెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అనాదలు అంటే ఎంతో ఇష్టమని, వారికోసం ఎన్నో సేవాకార్యక్రమాలు చేశాన న్నారు.ఉచితమెడికల్ క్యాంపులు పెట్టడం,రోగులకు ఉచితంగామందు లుపంపిణిచేయడం, అనాదలకు బట్టలు పంపిణీ చేయడం, దుప్ప ట్లుపంపిణీ చేయడం,పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగారక్తపరిక్షలు చేయడం,తనల్యాబ్ ద్వారా విద్యా ర్థులకు బ్లడ్ గ్రూపులు చెప్పడం, రక్తదాన కార్యక్రమాలు చేయిస్తూ అందరినిచైతన్యవంతులు చేస్తూ,వారు కూడా రక్తదానాలు చేసేలా ప్రోత్సాహకాలు చేయడం జరిగింద న్నారు.ఈసందర్భంగా ఆయన ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో దుర్గావాణి సేవాసమితి సభ్యులు నారాయణమ్మ,రత్నమ్మ, కత్తెరగండ్ల శివాలయం చైర్మన్ శ్రీనివాసులు, సురపురెడ్డి రమణారెడ్డి, వివేకానంద సేవాశ్రమం నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి,తులసి,పాత్రికేయులు బాలస్వామి, కమల్,ఓబయ్య,షరీఫ్,భాస్కర్ రెడ్డి,నరసింహులు, రామచంద్ర,బ్రహ్మయ్య, దాదాపీర్, గురుస్వామి, మనోహర్ రెడ్డి,సాల్మన్, శ్రీకాంత్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి ఇడుపులపాయ మాజీ సర్పంచ్

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయ వైసీపీ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీ లో చేరారు. విశాఖపట్నంలో ఉన్న జనసేన పార్టీ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీ కండువాను కప్పుకున్నారు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చలపతి జనసేన పార్టీ లో చేరడంతో వైసీపీ పార్టీకి బీటలు పడ్డాయని పలువురు చర్చించుకుంటున్నారు . కాపు వర్గానికి చెందిన మరి కొందరు జనసేన పార్టీ లోకి చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిస్తోంది. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి తెలిపారు.

## సుభాకర్ రెడ్డి కాలనీ గణేష్ లడ్డూను 70 వేలకు దక్కించుకున్న పెద్దకుడాల మోహన్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల చవ్వాసుభాకర్ రెడ్డి కాలనీ శివపుత్ర గణపతి ఉత్సవ మండపం వద్ద పోటాపోటీగా నిర్వహించిన లడ్డు ప్రసాద వేలం కార్యక్రమంలో రికార్డ్ స్థాయిలో 70 వేలరూపాయలకు కాలనీవాసి పెద్దకుడాలకు చెందిన పెద్దమల్లు మోహన్ రెడ్డి దక్కించుకున్నారు. గత సంవత్సరం కేవలం 26 వేల రూపాయలకే వేలంలో ధర పలికిన లడ్డు, ఈసారి 70 వేల రూపాయలకు చేరుకోవడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ మొత్తం తో వచ్చే ఏడాది మరింత దిగ్విజయంగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వేలం అనంతరం మేలతాళాలతో, పురోహితుల ఆశీర్వచనాలతో, భక్తుల హర్షద్వనాల మధ్య లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా మోహన్ రెడ్డి ఇంటికి చేర్చడం జరిగింది. తమకు ఇష్టదైవమైన గణేశుని లడ్డు ప్రసాద%శీ% వెలకట్టలేని, అమూల్యమైనదని, అందుకే తాను పెద్దమొత్తాన్ని వెచ్చించి తన కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాల సిద్ధి కోసం వేలంలో దక్కించుకున్నానని, కాలనీ వాసులు సుఖసంతోషాలతో ఆగణపతి దివ్యాశీ స్సులతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాకర్ రెడ్డి కాలనీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ చైర్మన్ అహల్య ఎరికలరెడ్డి దంపతులు, సభ్యులు శివారెడ్డి, నాగిరెడ్డి సునీల్ స్వామి, రఘునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, నిమ్మకాయల శీను, రామచంద్రారెడ్డి, ప్రహ్లాద రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 8

మంగళవారం, 2 సెప్టెంబర్, 2025


## సెప్టెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్‌కు సిద్ధం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి వివిధ చిట్ ఫండ్ సంస్థల సంబంధిత న్యాయవాదులతో సమావేశం సోమవారం నిర్వహించారు. సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా అధిక సంఖ్యలో బాధితులు తగు పరిహారం పొందేలా చర్యలు చేపట్టడానికి అవసరమైన వ్యూహాలను చర్చించారు. ఈ సమావేశంలోపెండింగ్‌లో ఉన్న చిట్ ఫండ్ మరియు ఇతర సంస్థల సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి జాబితా తయారు చేయడం, రాజీ పడదగిన ఇతర కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం పి జి ఆర్ ఎస్ వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

### కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత



ప్రజాభూమి ప్రతినిధి కొవ్వూరు

మీ కోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా, ఆర్డీవో రాణి సుస్మిత తెలిపినట్లు, సోమవారం రోజున 18 అర్జీలు మీకోసం పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించడం జరిగిందన్నారు. "మీ కోసం పిజిఆర్ఎస్ , 1100 నెంబర్ ద్వారా స్వీకరించిన ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. డివిజన్ , మండల, గ్రామ స్థాయి అధికారులు, మీకోసం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరు కావడం ద్వారా ప్రజల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించాలన్న సూచనలను ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నమోదు చేయడానికి 1100 మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీ యొక్క యధార్థ స్థితిగతులను తెలుసుకోవచ్చని ఆర్డీవో వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

### - రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు

ప్రజాభూమి, అనంతపురము



చట్ట సభలలోను, స్థానిక సంస్థలలోను, విద్యా, ఉద్యోగాలలోనూ, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలో 44 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఆయన లేఖలు రాసారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే అన్ని పార్టీల అధ్యక్షులను కలవడం జరుగుతుందన్నారు. బీసీల రిజర్వేషన్లను 44శాతానికి రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు విన్నవించారు. లేక సారాంశం.. "తెలుగు దేశం పార్టీ సామాజిక న్యాయ పునాదుల మీద నిర్మితమై కోట్ల మంది జీవితాలలో వెలుగులు నిప్పి, భవిష్యత్తు తరాలకు ఒక మార్గం చూపుతో మీ నాయకత్వం లో ఒక బలమైన పార్టీ గా రూపాంతరము చెందుతున్న సందర్భంలో.. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సమాజ మార్పు కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు చేయడం జరిగింది. వాటిలో ముఖ్యమైన అంశం బలహీన వర్గాలకు రిజర్వేషన్లను పెంచడానికి మురళీధర్ రావు కమీషన్ ను ఏర్పాటు చేసి ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 44%శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్యా, ఉద్యోగాలలోను, స్థానిక సంస్థలలోను కల్పించాలనే ఆశయము మధ్యలోనే ఆగి పోయింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ సహకారంతో జనాభా లెక్కలలో కులాల వారీగా జనాభా లెక్కలు జరపాలనే కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం ఒక చరిత్ర. ఈ చరిత్రలో తెలుగుదేశం పాత్ర ఎక్కువగా ఉన్న సందర్భంలో ఇప్పటికే అసెంబ్లీ తీర్మానం కూడా చేసిన అంశము బీసీ లకు చట్ట సభ లలో రిజర్వేషన్లు కల్పించాలనే తెలుగు దేశం పార్టీ ఆ నిర్ణయాన్ని సహకారం చేసే సందర్భం ఇప్పుడు మీకు ఉంది.

అందుకే మిమ్మల్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్ ), రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఇఎఫ్ ) ఆధ్వర్యంలో విన్నపం ఏమనగా.. జనాభాలో 56 శాతం బిసిలకు చట్ట సభలలో 44శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా మీ నాయకత్వంలో కేంద్రంలోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలను ఒప్పించి పార్లమెంట్ లో చట్టం చేసేలా మీరు కృషి చేయాలని, అదే విధంగా బీసీలకు విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో 43 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయాన్ని రాష్ట్రములో మీరు, మీ ప్రభుత్వం అమలు చేసి రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం బీసీలకు మంచి భవిష్యత్తును ఇవ్వడం కోసం మీరు మీ పార్టీ మహానాడులో ఈ అంశాల పైన తీర్మానం చేయాలని విన్నపం…" అని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలలో ప్రతి రాజకీయ పార్టీ అధినేతలకు పంపామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పేదలకు ఆసరా:మంత్రి సుభాష్

### దేశంలో అధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే.

ప్రజాభూమి,కాజులూరు.



నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులు , కూటమి శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో పలుచోట్ల పించన్లు పంపిణీ చేశారు. ఈమేరకు సోమవారం నియోజక వర్గంలో కాజులూరు మండలం జగన్నాదగిరి గ్రామంతోపాటు ,వెల్ల, జల్లి పేట, కమ్మవారి సావరం, ముచ్చుమిల్లి తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ



సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు, జగన్నాధగిరి సొసైటీ చైర్ పర్సన్ కొండమూరి సత్యనారాయణ ,బిజెపి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి,ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సహాయక గర్భధారణ సరోగసి వంటి విధానాలు దుర్వినియోగం చేయవద్దు..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఎ ఆర్ టి (అసిస్టెడ్ రేప్రడక్టివ్ టెక్నాలజీ ) సూరరోగసీ చట్టాలు ప్రజలకు సురక్షితమైన, నైతికమైన మరియు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం. సహాయక గర్భధారణ, %×ఎఫ్%, సరోగసీ వంటి విధానాలను దుర్వినియోగం జరగకుండా నిరోధించడమే ఈ చట్టాల ఉద్దేశ్యం అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంలో సహాయక సాంకేతికతలు (ఎ ఆర్ టి ఐ వి ఎఫ్ సూరరోగసీ ) ఉపయోగపడుతున్నాయి. అయితే ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తించిన, రిజిస్ట్రేషన్ కలిగిన ఆసుపత్రులు కేంద్రాలలోనే చికిత్స పొందాలన్నారు. అనుమతి లేని కేంద్రాలలో చికిత్స చేయించుకోవడం వలన ప్రమాదాలు, మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జిల్లాలోని అన్ని ఏ ఆర్ టి సెంటర్లు, సరోగసీ సంబంధిత కేంద్రాలు ఈ చట్టాల ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అనుమతి లేకుండా ఎటువంటి చికిత్సా కేంద్రాలు నడపరాదన్నారు. నిర్దేశించిన నియమావళి ప్రకారం మాత్రమే సేవలు అందించాలనీ స్పష్టం చేశారు. ఈ క్రింది విషయాలపై ప్రజలు అవగాహన కలిగివుండాలి అనధికారిక నమోదు లేని కేంద్రాలలో చికిత్స చేయించుకోవద్దు. ఎ ఆర్ టి లేదా సరోగసీ ద్వారా పుట్టిన పిల్లలు దంపతుల చట్టబద్ధ సంతానం అవుతారు. వాణిజ్య సరోగసీ (డబ్బు కోసం) పూర్తిగా నిషేధించబడింది. లింగ నిర్ధారణ, గర్భకణాల అమ్మకాలు కఠినంగా నిషేధించబడ్డాయి. చట్టం ఉల్లంఘించిన వారికి జైలు శిక్షలు మరియు భారీ జరిమానాలు ఉంటాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంలో సహాయక సాంకేతికతలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కానీ అవి సరైన నిబంధనలు పాటిస్తూ వాడినప్పుడే సమాజానికి మేలు జరుగుతుంది. ఈ చట్టాల అమలుతో పారదర్శకత, న్యాయం, రక్షణ అన్నీ సాధ్యమవుతాయి. ఈ చట్టాల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలందరూ అవగాహనతో ఉండి, నిబంధనలు పాటించే కేంద్రాలను మాత్రమే ఆశ్రయించాలన్నారు. చట్ట ఉల్లంఘనలు గమనించిన పక్షంలో వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు సమాచారం అందించాలనీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి తెలియచేశారు. సంప్రదించవలసిన నంబర్ 8125567830

## ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి

### అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు తరలివచ్చారు. వివిధ సమస్యలపై 17 వినతులు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 7, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 4, రెవిన్యూకు సంబంధించి 6 ఉన్నాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలకు సరైన ఎండార్స్ మెంట్ ఉండాలని ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ తెలిపారు. సమర్పించిన అర్జీ పరిష్కారం కాలేదనే ఫిర్యాదు ఎక్కడా రాకూడదని.. కనుక ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పదే పదే రీ ఓపెన్ అవుతున్న కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలు ఏదశలోనూ పెండింగ్ ఉండకూడదని.. బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే అర్జీదారుని దరఖాస్తుని రిజిస్టర్ లో తప్పక నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## యర్రవరం గ్రామంలో వినాయక విగ్రహం ఊరేగింపు

### నిమజ్జనంలో పాల్గొన్న మహిళా భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలోమెరక వీధి రామాలయం వద్ద గణేశ్ విగ్రహాన్ని భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమము చేపట్టారు. గ్రామ పురవీధుల్లో అధిక సంఖ్యలో మహిళా భక్తులు,నడుమ వినాయక విగ్రహం ఊరేగింపు సాగారు..జై బోలో గణేష్ మహరాజ్ అంటూ నినాదాలతో, నృత్యాలతో, ఆనందోత్సాహాల నడుమ, నిమజ్జన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గణేశ్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు.



## ముస్లిం కుటుంబాల కోరిక మేరకు ఉర్దూ ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు సలహాదారు షరీఫ్

### మైనార్టీల సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉందిసిటీ ఎమ్మెల్యే శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రభుత్వ సలహాదారు షరీఫ్ తో కలిసి లక్ష్మీవరపు పేటలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ అప్పర్ ప్రైమరీ మున్సిపల్ స్కూల్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్ మాట్లాడుతూ, స్థానికుల అభిలాషలకు అనుగుణంగా హైస్కూల్‌లలో ఉర్దూ భాషలో బోధన అందించగల ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నా మన్నారు. ఉర్దూ విద్య అభివృద్ధికి మొదటి నుంచే చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఇప్పటికే రాష్ట్రంలో 12 ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించబడినట్లు గుర్తు చేశారు. పరిస్థితులను బట్టి ఇంగ్లీష్ మీడియం బోధనను కూడా అందుబాటులోకి తెచ్చి, ఎలిమెంటరీ నుంచి జూనియర్ కళాశాలల వరకు ఉర్దూ నేర్చుకునే విద్యార్థుల సంఖ్య పెరగడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఒక తరగతిలో కనీసం 10 మంది, పాఠశాలలో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నచోట ప్రత్యేక ఉర్దూ ఉపాధ్యాయుల నియామకం జరిగేలా చూస్తామని, ఇది ప్రభుత్వ పాలసీ లో ఒక భాగం అని పేర్కొన్నారు. అలాగే, ఉర్దూ విద్యార్థులను ప్రోత్సహించి వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం, మాతృభాషలో బోధన అందించే ఉపాధ్యాయుల నియామకం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. ఉర్దూ బోధన విషయంలో మైనార్టీల సమస్య తన దృష్టికి వచ్చినందున, ప్రభుత్వ పాలసీ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగానే ఉర్దూ ఉపాధ్యాయుల నియామకం జరుగుతుందని వివరించారు. నగర అభివృద్ధిలో మైనార్టీల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఉర్దూ విద్యా వ్యాప్తి కోసం ప్రభుత్వపరంగా అన్ని విధాల కృషి కొనసాగు తుందని తెలిపారు.

## గణపతి నిమజ్జనోత్సవాల్లో హరీష్ బాబు ప్రత్యేక పర్యవేక్షణ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు - ధర్మవరం బీజేపీ శ్రద్ధతో చేసిన ఏర్పాట్లు.

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలో గత మూడు రోజులుగా శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా జరిగిన గణపతి నిమజ్జనోత్సవాలు ఈసారి విశేషంగా నిలిచాయి. భక్తి శ్రద్ధలతో వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, ధర్మవరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈసారి నిమజ్జన మహోత్సవం ప్రత్యేకత ఏమిటంటే,మొత్తం కార్యక్రమం పూర్తిస్థాయిలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో అత్యుత్తమంగా నిర్వహించబడింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముందుగానే అధికారులు, శాఖాధిపతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయించడంలో హరీష్ బాబు కీలక పాత్ర పోషించారు. చెరువు వద్ద రెండు భారీ క్రేన్ల ఏర్పాటు, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక ప్లాన్, భద్రతా చర్యలు, ఆరోగ్య మరియు విద్యుత్ శాఖల సమన్వయం %–% ప్రతి అంశం హరీష్ బాబు స్వయంగా పర్యవేక్షించారు. ఈ మూడు రోజులపాటు హరీష్ బాబు స్వయంగా నిమజ్జన ఊరేగింపులు ప్రారంభమయ్యే ప్రాంతాలన్నీ సందర్శించి, చెరువు వద్దకు చేరే వరకూ భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నించారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం హిందూ సమాజం తమ సనాతన సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో ఆచరించుకునేలా ఏర్పాట్లు చేయడం మనకు గర్వకారణం. ఈసారి నిమజ్జనాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, సజావుగా జరగడం సత్యకుమార్ యాదవ్ నాయకత్వం, అధికారుల కృషి, ప్రజల సహకారం ఫలితమే అని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని అన్ని గణపతి మండపాలను స్వయంగా సందర్శించి, మండప నిర్వాహకులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. వాలంటీర్లకు ప్రత్యేక సూచనలు ఇచ్చి,భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనాలను పూర్తి చేసుకునేలా మార్గదర్శకాలు అందించారు. చెరువు వద్ద అత్యవసర వైద్య బృందం,తాగునీటి సౌకర్యాలు,ట్రాఫిక్ కంట్రోల్ వంటి ఏర్పాట్లను కూడా తనిఖీ చేశారు. ఈ సంవత్సరం గణపతి నిమజ్జనోత్సవాల్లో హరీష్ బాబు పాత్రను భక్తులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఆయన సమన్వయ కృషి వల్లే ఈ మూడు రోజులపాటు ధర్మవరం పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సురక్షితంగా, శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677